కరీంనగర్ వార్త
శుక్రవారం 28, అక్టోబర్ 2022 16 పేజీలు



జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన

# ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం చాలా ఉంది.



16లో...

# యంత్రలక్ష్మికి మంగళం..!

ఆరేళ్లుగా పత్తాలేని పథకం
సబ్సిడీల పై యంత్ర పరికరాల పంపిణీ ఏది?
పంటల సాగులో యంత్రాల పాత్ర కీలకం
సబ్సిడీ పరికరాల కోసం రైతుల ఎదురుచూపులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో మారుతున్న విప్లవాత్మక మార్పులతో యాంత్రీకరణ పరికరాల సేవలు అనివార్యమైనవి. సంప్రదాయ పంటల సాగుకు చరమగీతం పాడడంతో పాటు ఆధునిక వ్యవసాయ సాగుల పై రైతులు దృష్టి సారించడంతో యంత్రాల ఉపయోగం మరింత పెరిగింది. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన రైతులను మరింత వ్యవసాయ రంగంలో ప్రొత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకంను ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా వీరికి యాభై శాతం పై సబ్సీడి యంత్ర పరికరాలను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. 2016-17లో యంత్రలక్ష్మి పథకం ప్రవేశపెట్టి, సబ్సీడి పై యంత్రాల పరికరాలను రైతులకు అందజేసింది.

16వ పేజీలో...



# మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణం కూల్చివేత

2లో...

హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ జరిపిన అదనపు కలెక్టర్



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ స్థలంలో అక్రమంగా రెండంతస్థుల భవనాన్ని నిర్మించిన దానిపైన కొంతమంది హైకోర్టులో కేసు వేయగా హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ భవనాన్ని సందర్శించి అక్రమంగా నిర్మించినట్లు తేలటంతో కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ లీజు స్థలంలో అక్రమంగా రెండంతస్థుల భవనాన్ని నిర్మించటంతో దీనిపైన పలువురు హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టు ఇంటి నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని ఉత్తర్వులు జారీ చేయటంతో పాటు దీనిపైన నివేదిక కోసం జిల్లా అధికార యంత్రాన్ని కోరటంతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కూమార్‌దీపక్ ఇంటినిర్మాణాన్ని పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పనులనువెంటనే నిలిపి వేయాలని అదేవిధంగా రెండస్తుల్లో నిర్మాణం అయిన స్లాబును కూల్చివేయాలని మున్సిపల్ అధికారును ఆదేశించారు.

# స్వధార్ గృహను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2వ పేజీలో...



2వ పేజీలో...

# దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో నిర్వహించిన దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి గురువారం పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఎస్సీ డెవలప్మెంట్ స్పెషల్ సెక్రటరీ టి.విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ హార్టీకల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టి నిర్వహించబడుతున్న కార్యక్రమాలు జగిత్యాల జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలకు మంచి అవకాశం ఉన్నందున, జగిత్యాల జిల్లా యందు పశువుల సంఖ్యకు అనుగుణంగా పాల దిగుబడిని సాధించుటకు దళిత బంధు లబ్ధిదారులు గడ్డిపెంపకం కేంద్రములను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# యంత్రలక్ష్మికి మంగళం..!

మొదటి పేజీ తరువాయి...



అదేవిధంగా ఈ పథకం ద్వారా ఊరుకో రెండు నుంచి మూడు ట్రాక్టర్లను సబ్సీడి పై పంపిణీ చేశారు. క్రమేపీ ఈ పథకం ద్వారా అర్హులకు కాకుండా అనర్హులకు ట్రాక్టర్లు వెళ్లాయి. అంతేకాకుండా ట్రాక్టర్ల పంపిణీలో స్థానిక నాయకుల జోక్యం తీవ్రంగా ఉండడంతో ప్రభుత్వం కాస్తా ఆలోచనలో పడింది. దీనిపై సమాలోచనల మధ్య అప్పటి నుంచి ఇప్పటి వరకు ట్రాక్టర్లు కేటాయించడం నిలిపివేసింది. కాగా ఇదే పథకం ద్వారా రైతులకు కేజీవీల్,కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్లు యాభై శాతం పై పంపిణీ చేసింది. దీంతో ట్రాక్టర్ల కేటాయించడంలో నెలకొన్న గంధరగోళంలో యాంత్రీకరణ పరికరాలను పంపిణీ చేయకుండా నిలిపివేయడంతో యంత్రలక్ష్మికి మంగళం పాడింద అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో వాటి పైనా ఆధారపడి వ్యవసాయ సాగు చేసుకునే రైతులు ప్రతి సీజన్‌లో ఇబ్బందులు పడుతున్నారు. మెట్టప్రాంతమైనా కోనరావుపేట మండలంలో ప్రస్తుత పరిస్థితిలో నీటి నిల్వలు పుష్కలంగా ఉండడం, అదేవిధంగా భూగర్భ జలాలు పూర్తిగా పైకి ఉండడంతో పంటల సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తుంది. అదేవిధంగా మండలానికి జలవనరులైనా నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్‌తో పాటు త్వరలోనే అందుబాటులోకి రానున్న మల్కపేట రిజర్వాయర్, కొలనూర్ మినీ ప్రాజెక్ట్‌లు నిండు కుండలా ఉన్నాయి. నిమ్మపల్లి ప్రాజెక్ట్ కింద వట్టిమల్ల, కొండాపూర్, వెంకట్రావుపేట, బావుసాయిపేట, నిమ్మపల్లి గ్రామాల్లో అధికంగా వరి పంట సాగు చేస్తుంటారు. దీంతో పొలం దున్నే సమయంలో ఎక్కువగా ట్రాక్టర్లను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కేజీవిల్స్,రోటోవేటర్ లాంటి యంత్రాల ఉపయోగం ఉంటుంది. ప్రతి యేటా సబ్సీడి యంత్రపరికాలతో పంటల సాగు చేసిన రైతులకు ఆరేళ్లుగా సబ్సీడి పరికాల పంపిణీ పథకం పత్తాలేకుండా పోవడంతో ఆర్థికంగా బాగా దెబ్బతింటున్నారు. కూలీల కొరతతో రైతులు ఆ సమస్యను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పరిస్థితులైనా యంత్ర పరికరాల వాడకం పై దృష్టి సారిస్తున్నారు. వాటిని కొనుగోలు చేయాలంటే రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడులు కావడంతో ముందుకు రావడం లేదు. గతంలో మహిళ సంఘాల ద్వారా కూడా పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్‌లు, కల్టివేటర్లు రైతులకు అద్దెకు ఇచ్చేవారు. కానీ ఆ యంత్ర పరికరాలు సంఘాల ద్వారా కనిపించకపోవడంతో రైతులకు మరింత ఇబ్బందులు పడుతున్నారు. వరి తర్వాత పంటల సాగులో పత్తి పంట నిలుస్తుంది. ఈ పంట సాగులో సైతం ట్రాక్టర్ల వినియోగంతో పాటు యంత్ర పరికరాల ఉపయోగం ఎక్కువగా ఉంటుంది. పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలతో పాటు పత్తిమిల్లులకు తీసుకవెళ్లేందుకు ట్రాక్టర్ల వాడకం రైతులు ఎక్కువగా వినియోగస్తున్నారు. దీంతో రైతుల అవసరాలను, వారిని మరింతా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తిరిగి రైతుల ముగింట్లోకి యంత్రలక్ష్మి పథకం అందించేలా పునఃప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

# మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణం కూల్చివేత



మొదటి పేజీ తరువాయి...

కాగా ఇంటినిర్మాణం చేసుకున్న వారు తాము వరదల్లో ప్రతి సారి మునిగిపోతున్నామని ఇక్కగ ఎన్నో సంవత్సరాల నుండి ఉంటున్నామని పాత ఇల్లు శిథిలావస్థకు చేరుకోవటంతో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టుతున్నామని తమ ఇంటిని కూల్చివేయవద్దని అదనపుకలెక్టర్‌ను ప్రాధేయపడ్డారు. కాగా లీజు దారులకు అదనపు కలెక్టర్ 20రోజులు గడువు ఇచ్చి ఈ లోపు కోర్టునుండి ఉత్తర్వులు తీసుకోవాలని అదేవిధంగా పూర్తి అనుమతులను చూపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ అధికారులతో పాటు ముందు జాగ్రత్తగా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



# దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు

మొదటి పేజీ తరువాయి...

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో నిర్వహించిన దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి గురువారం పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఎస్సీ డెవలప్మెంట్ స్పెషల్ సెక్రటరీ టి.విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ హార్టీకల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టి నిర్వహించబడుతున్న కార్యక్రమాలు జగిత్యాల జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలకు మంచి అవకాశం ఉన్నందున, జగిత్యాల జిల్లా యందు పశువుల సంఖ్యకు అనుగుణంగా పాల దిగుబడిని సాధించుటకు దళిత బంధు లబ్ధిదారులు గడ్డిపెంపకం కేంద్రములను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా శేలేజ్ హిట్స్ ఆక్వాకల్చర్,సమీకృత పౌల్ట్రీ హార్టీకల్చర్ కింద



ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవి ప్రభుత్వాదేశానుసారం అనుసరించి జిల్లాలో మంజూరు చేయబడిన 345 మంది లబ్ధిదారుల యూనిట్ల గ్రౌండింగ్ విషయంలో ప్రభుత్వ ఆవేశాలల క్రమము, జిల్లా యందు ప్రత్యేకంగా తీసుకున్న చర్యలను పిపిటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా దళిత బంధు సలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పశుసంవర్థక శాఖ అధికారుల పాల బడ్జెట్టును తయారుచేసి దానికి అనుగుణంగా దిగుబడి వచ్చినట్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించి సూపర్ నేపియర్ గడ్డిని పెంచేటట్లు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆక్వా కల్చర్‌లో ఉన్న అపార అవకాశములను ఇంటేగ్రేటెడ్ పౌల్ట్రీలో వచ్చు లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడిఎస్‌సి కార్పోరేషన్ లక్ష్మినారాయణ, బిడబ్ల్యూడివిహెచ్ఓ ఎల్డీఎం నరేష్, హార్టీకల్చర్ అధికారి, డిఎస్సి, డివో అన్ని శాఖల అధికారులు, దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమిష్టి సమన్వయంతో పనులు పూర్తి చేయాలి

## ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## జాతర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర

**రేగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ఇంకా వారం రోజుల్లో బుగులోని జాతర పనులను పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 7నుండి 12వరకు జరిగే శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రేగొండ మండలకేంద్రంలోని రైతు వేదికలో జాతర ఛైర్మన్ కడారి జార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 7నుండి 12వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రేగొండ మండలకేంద్రంలోని రైతువేదికలో జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని మాట్లాడారు. జాతర ఏర్పాట్లపై 10శాఖల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో కంటే ఈఏడాది బుగులోని వెంకటేశ్వర జాతర బ్రహ్మాండంగా ఎలాంటి అసౌకర్యాలు కల్గించకుండా సమీక్షించే విధంగా ఆయా శాఖల అధికారులు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈవిషయంపై ఏశాఖ అధికారులైన నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఆదేశించారు. అదేవిధంగా బుగులోని వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల ప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, ఎంపిటీసీ గంట గోపాల్, బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పాలకవర్గ ఎంపిపి పున్నం లక్ష్మీ, సభ్యులు, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ షర్ఫుద్దీన్, ఎంపిడిఓ సురేందర్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్టీసీ, అటవీ, వైద్యా, పోలీస్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వధార్ గృహను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...



**కరీంగనర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని స్వధార్ గృహను జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని అశోక్‌నగర్ కేంద్ర స్త్రీ, శిశు సమగ్రాభివృద్ధి శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వధార్ గృహ్‌లోని కిచెన్ రూమ్, గదులు, మూత్రశాలలు, పరిసరాలు, హాజరు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాదితులు ఎకకడి నుండి వచ్చారు. ఏ సమస్య వల్ల వచ్చారు, స్వధార్ గృహ్‌లో ఎంతమంది ఉన్నారు, వారికి ఏమైన సమస్యలు ఉన్నాయా, వసతులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను తనిఖీ చేశారు. మెను ప్రకారం భోజనాలు అందించాలని సిబ్బంది, వంట మనిషికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్వధార్ గృహ్ ఇంచార్జ్ అయిత రమాదేవి, రజిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీల అభివృద్దే రాష్ట్రప్రభుత్వ లక్ష్యం

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల అభివృద్దిపైన ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించాడని దీనిలో భాగంగానే పెద్దపల్లి జిల్లాలోని అని ్న గ్రామపంచాయితీలకు అభివృద్ది పనులకోసం రూ.10లక్షలు మంజూరు చేసిందని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. గురువారం మంథని ఫ్రెండ్స్‌క్లబ్‌లో మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో జడ్పీచైర్మన్ పుట్ట మధును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్‌తోనే గ్రామాభివృద్ది సాద్యమవుతుందని తాను సర్పంచ్ మినహా అన్ని పదవులు చేసి ప్రజలకు సేవ చేశానని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఒక బిసికి



అవకాశం కల్పించింది తనకేనని తానను జీవితాంతం మంథని ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికోసం ప్రవేశపెట్టిన దళిత బందు విషయంలో కొంతమంది అపోహాలు పడుతున్నారని ప్రస్తుతం కొంతమందికి మంజూ రైయ్యాయని రెండవ విడుతలో ప్రతి ఒక్కరికి అవకాశం దక్కుతుందన్నారు. ప్రజాజీవితంలో తాను అనేక ఆటుపోట్లు ఎదు ర్కొన్నానని ప్రజల గురించి ఆలోచించే తనపైన కుట్రలు చేస్తు న్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఇప్పటికైన చైతన్య వంతులై ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ఎన్ను కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, సర ంచ్‌లు చెన్నవేన సదానందం, పోగుల సదానందం, భీముని పుష్ప వెంకట స్వామి, జాగరి సదానందంతోపాటు రైతుంబంధు కన్వీనర్ ఆకుల కిరణ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎక్కటి అనంతరెడ్డితో పాటు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కేటాయింపులో బీసీలకు అన్యాయం

**జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అనీల్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కేటాయింపులో బీసీలకు ప్రధాన పార్టీలు టిక్కెట్ ఇవ్వక అన్యాయం చేశారని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ అనీల్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం మాట్లాడుతూ 66 శాతం ఓట్లు ఉన్న బీసీ సామాజిక వర్గానికి టిక్కెట్ ఇవ్వకపోవటం బీసీలను ఆవమాన పరచడమే అన్నారు. మూడు ప్రధాన పార్టీలకు మునుగోడు ప్రజలు బుద్ది చెప్పవలసిన ఆవసరం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోలిపాక మధు, నాయకులు ఐల సంధీప్, గొల్లపెల్లి గంగరాజు, మహేంధర్, ఆశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పీఎం దిష్టిబొమ్మ దహనం

పెగడపల్లి - ప్రభాతవార్త :



అధికార దాహంతో ప్రజాస్వా మ్యానికి విరుద్దంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి ప్రలోబాలు పెట్టినందుకు నిరసనగా పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీనివాస్, ఇస్లావత్ రవి నాయక్, ఎంపిటీసి సభ్యులు మందపెల్లి అంజయ్య, మైనార్టీ అధ్యక్షులు షేక్ షకీల్, ఎస్సీ సెల్ అధ్యక్షుఉల బొమ్మెన స్వామి, ఉపాధ్యక్షులు అందె వెంకటేశం, నాయకులు రాజు, అంజనేయులు, తోట మహేంధర్, మడిగల మనోహర్, కట్ల తిరుపతి, దావుల దేవయ్య, శ్రీనివాస్, రవి, నర్సయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# అంతర్ జిల్లా ట్రాన్స్ఫార్మర్‌ల దొంగల అరెస్ట్

**- 2.07క్వింటాళ్ల కాపర్ వైర్, టాటా ఎసి, ఆరు ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**- వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ట్రాన్స్ఫార్మర్ల చోరీకి ప్లాపడుతున్నముఠాను పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. 31 ట్రాన్స్ఫార్మర్లు దొంగిలించిన నిందితులను అదుపులోకి తీసుకో వడంతోపాటు వారి వద్ద నుంచి నేరం చేసేందుకు ఉపయోగించిన వాహనాలతోపాటు 2.07 క్వింటాళ్ల కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమా వేశంలో డిసిపి సిహెచ్. రూపేష్



నిందితుల వివరాలను గురువారం వెల్లడించారు. గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు సుల్తానాబాద్ ఎస్ఐ ఉపేందర్ ఆధ్వ ర్యంలో సుల్తానాబాద్ మండలంలోని కనుకుల వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమా నాస్పదంగా కనిపించిన పండరి రఘు, పండరి నరేష్, పండరి వెంకటేశంతోపాటు మౌటం కుమార స్వామిలను అదుపులోకి తీసుకున్నట్లు, వారి వద్ద నుంచి కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. వీరు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్ఫార్మర్ల చోరీకి పాల్పడి కాపర్ వైర్‌ను అమ్ముకున్నట్లు విచారణలో గుర్తించాని తెలిపారు. వీరి వద్ద నుంచి 2.07క్వింటాళ్ల కాపర్ వైర్, టాటా ఎసి, ఆరు ద్విచక్ర వాహనాల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని అన్నారు. చోరీకి పాల్పడుతున్న ముఠా గుట్టును రట్టు చేసిన పోలీస్‌అధికారులను అభినందించి నగదు రివార్డులను అందజేశారు. సమావేశంలో ఎసిపి సారంగపాణి, సిఐలు ఇంద్ర సేనా రెడ్డి, ప్రదీప్ కుమార్, ఎస్ఐలు ఉపేందర్, మహేందర్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో యువకుడు మృతి

సారంగపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన సిరవేని అజయ్(24) హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం గత కొన్ని నెలల క్రితం వివాహం చేసుకోగా, అజయ్ భార్య విడాకులు కోరడంతో మనస్తాపం చెంది శనివారం గడ్డిమందు త్రాగడంతో కుటుంబ సభ్యులు



జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తర లించగా, పరిస్థితి విష మించ డంతో గురువారం మృతి చెందినట్లు పోలీస్ అధి కారులు తెలిపారు. మృతుని తమ్ముడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.




## బిజెపి నీచ రాజకీయాలకు పరాకాష్ట

**- మంథనిలో ప్రధాని దిష్టిబొమ్మదగ్దం**

మంథని - ప్రభాతవార్త



టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయటానికి ప్రయత్నించిన బిజెపి నాయకుల నీచ రాజకీయాకలు ఇది పరాకాష్టఅని జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డబ్బులతో రాజకీయాలు చేస్తూ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలను కోవటం నీచమైన చర్య అని ఆయన అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో బిజెపియేతర ప్రబుత్వాలను కూల దొసినట్లు తెలంగాణ రాష్ట్రంలో కూలదోయాలను కోవటం వారి అవివేక మన్నారు. బిజెపి డబ్బులతో ఎమ్మెల్యేలనను కొనుగోలు చేయాలను కోవటాన్ని మాను కోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండలపార్ ్టి అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కొత్తశ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్‌తో పాటు మండల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేసిన బిజెపి నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఫాంహౌజ్‌లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు ప్రచారం చేసి మునుగోడులో ఓటమినుండి తప్పించుకుందామని చూస్తూ బిజెపి ని బదనాం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు గురువారం దగ్గం చేశారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతున్నాడని తెలుసుకుని ఎమ్మెల్యే కొనుగోలు వ్యవహారాన్ని తెరమీదకు తీసుకవచ్చారని వారు ఆరోపించారు. గతంలో 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసుకున్నపుడు ఎందుకు రాద్దాంతం చేయలేదని పోలీసులు కేసులు పెట్టలేదని వారు ప్రశి ్నంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, బిజెపి నాయకులు నాంపల్లి రమేశ్, కాసర్ల సూర్య, పుపా ్పల దేవేందర్, పార్వతి విష్ణు, కొడారి రవి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం దిష్టిబొమ్మ దహనం

పెగడపల్లి - ప్రభాతవార్త :

అధికార దాహంతో ప్రజాస్వా మ్యానికి విరుద్దంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి ప్రలోబాలు పెట్టినందుకు నిరసనగా పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీనివాస్, ఇస్లావత్ రవి నాయక్, ఎంపిటీసి సభ్యులు మందపెల్లి అంజయ్య, మైనార్టీ అధ్యక్షులు షేక్ షకీల్, ఎస్సీ సెల్ అధ్యక్షుఉల బొమ్మెన స్వామి, ఉపాధ్యక్షులు అందె వెంకటేశం, నాయకులు రాజు, అంజనేయులు, తోట మహేంధర్, మడిగల మనోహర్, కట్ల తిరుపతి, దావుల దేవయ్య, శ్రీనివాస్, రవి, నర్సయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టీఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ చైర్మన్‌గా ఉన్న సమయంలో హుజూరాబాద్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వారు అన్నారు. చాలా మంది పేద కుటుంబాలకు తన వంత సహాయాన్ని అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, ఇమ్రాన్, కోండ్ర నరేష్, సందమల్ల బాబు, ఎర్ర రాజ్‌కుమార్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం పట్టణ అధ్యక్షుడి ఔదార్యం

హుజూరాబాద్, ప్రభాతవార్త :

బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు పంజాల మనోజ్‌కుమార్‌గౌడ్ తన జన్మ దినాన్ని పురస్క రించుకొని నిరుపేద విద్యా ర్థికి చేయూత నందించి తన ఔదార్యం చాటుకున్నారు. పట్ట ణంలోని మాంటిస్సోరి పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థికి ఉన్నత



చదువులు చదివే వరకు తనే ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థి తండ్రి మరణించగా తల్లి ప్రైవేట్ పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తూ విద్యార్థిని చదివిస్తుందని, ప్రతిభగల విద్యార్థికి తాను ఉన్నత చదువులు చదివే వరకు ఖర్చులు భరిస్తానని మనోజ్‌కుమార్‌గౌడ్ ఉదారత గుణాన్ని పలువురు కొనియాడారు.

## ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు భారీ కుట్రలను తెరతీసిన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఎమ్మెల్యేలు నాట్ ఫర్ సేల్ అంటూ నినాదిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు బీజేపీ చేసిన చిల్లరా రాజకీయానికి వ్యతిరేకంగా కోరుట్ల మండలం, పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలోరైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : కేంద్ర ప్రభుత్వ వైఖరినీ ఎండగడుతూ రాయికల్ మండల గాంధీచౌక్ వద్ద ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. వ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను డబ్బులకు ప్రలోభపెట్టే ప్రయత్నం చేసి కొనుగోలు చేసిన ప్రయత్నాన్ని మానుకొని రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్లు గెలువాలని, ఇలాంటి కుటీల బుద్ధిని మానుకో వాలని రాయికల్ మండల టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోల శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యులు జాదవ్ అశ్విని, మున్సిపల్ వైస్ చైర్మెన్ గండ్ర రమాదేవి, ఏఎంసీ చైర్మెన్ గన్నరాజురెడ్డి, రాయికల పట్టణాధ్యక్షులు ఇంతియాజ్, పీఏసీఎస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రామగిరి, అక్టోబర్27, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం సహాయనిధి నుంచి మంజూరైనా చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య చేతుల మీదుగా మండల అధ్యక్షులు తోట చంద్రయ్య పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని క్వచర్ల గ్రామంకు చెందిన కంటిపూడి చక్రధర్ రావుకు రూ.25వేల విలువ గల చెక్కు, అలాగే కచ్చు రాజయ్యకు రూ.35వేల విలువ గల చెక్కు, అదే విధంగా బర్ల ఓదేలుకు రూ.60వేల విలువ గల చెక్కులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారి గ్రామా ఎస్పీసెల్ అధ్యక్షులు ఆసం రాజు, ఆసుపత్రిల ఖర్చుల ఆర్థిక సహాయార్థం మేరకు సిఫారుతో మంజూరైనవని మండల అధ్యక్షులు చంద్రయ్య అన్నారు. ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామశాఖ పార్టీ అధ్యక్షులు కొలిపాక సారయ్య చేతుల మీదుగా కల్వచర్ల గ్రామంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని మండల అధ్యక్షులు తోట చంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు, స్థానిక ఎంపీటీసీతో పాటు కాంగ్రెస్ నాయకులు మచ్చకుర్తి శ్రీనివాస్, వీరవేని రాజమౌళి గౌడ్, తాడబోయిన కుమార్‌స్వామి, రాచకొండ శంకర్, వేముల సంపత్, కొట్టె నాగరాజు, ఆర్ల శ్రావణ్, బర్ల కుమార్, వీరవేని రమేష్, ఉప్పలపాటి సత్యప్రసాద్, తదితరులున్నారు.

## ఆడుకుంటూ చిన్నారి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో విషాదం చోటు చేసుకుంది. బడి నుండి ఇంటికి వచ్చి హోంవర్క్ ముగించుకున్న సరదగా ఆడుకునే సమయంలో చిన్నారిని మృత్యు వ్వు కబలించింది. వివరాల్లోకి వెళితే యెఖీన్‌పూర్‌కు చెందిన ఓ రిపోర్టర్ కూతురు అంజలి హైందవి (8) సాయంత్రం స్కూల్ ముగిశాక ఇంటికి వచ్చి స్కూల్‌లో ఉపాధ్యా యులు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేసుకొని ఫోన్‌లో మాట్లాడుతుండగా ఒక్కసారిగా కింది కూలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటినా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నారి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి డెలిగెట్ సుజిత్‌రావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలం లోని వాల్గొండ గ్రామానికి చెందిన జకినపల్లి రమ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా రమ్య తండ్రి శ్రీనివాస్‌ను, కుటుంబ సభ్యులను టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు గురువారం పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మాజీ సర్పంచ్ చిలివేరి లక్ష్మి, మామిడి రాజశేఖర్‌రెడ్డి, గణేష్, రాజేందర్, చిన్నారెడ్డి, నరేష్‌రెడ్డి, నర్సయ్య, వెంకటరెడ్డి, గురిజల రవి, విలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

జైనజ్ సీజన్ 9 ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగియగా, ఫైనల్ మ్యాచ్‌లో కోరుట్లకు చెందిన ఎంసీసీ జట్టుకు, ఇబ్రహీంపట్నం టీంలు ఆడగా ఎంసీసీ జట్టు విన్నర్‌గా, ఇబ్రహీంపట్నం జట్టు రన్నర్‌గా నిలిచింది. కాగా విజేతలకు ఎస్సై సతీష్‌కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర శేఖర్, ఆకుల మల్లిఖార్జున్, లీగల్ అడ్వైజర్ బోయిని సత్యనారాయణలు విన్నర్‌కు రూ. 20వేలు, రన్నర్‌కు రూ. 10వేల నగదుతో పాటూ టోర్నీని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎంఏ.బారీ, మొయిజ్, పుప్పాల నాగరాజు, బాలరాజు, షబ్బీర్, సోయెల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలం లోని మాదా పూర్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్ ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ నికి చెందిన దారిశెట్టి లక్ష్మి నర్సుకు 17000 రూపాయాల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అన్ని విధాలుగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ఎంపీటీసీ చెపూరి కృష్ణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## మంథనిలో రైల్వే పనులను చేపట్టాలి

### సింగరేణి, తదతర సంస్థలు సహకరించాలి :మంథని రైల్వేలైన్ జంక్షన్ సాధన సమితి కొండెల

రామగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మంథనిలో రైల్వేలైన్ కావాలనే డిమాండ్ నిజాం కాలంనుంచి ఉన్నదని మంథని రైల్వేలైన్ జంక్షన్ సాధన సమితి సభ్యులు కొండెల మారుతి అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే గురు వారం రామగిరి మండలం లోని సెంటినరీకాలనీలో గల శ్రీపాదభవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోకవర్గంలోని మండలల్లోని ప్రజల డిమాండ్ రైల్వేలైన్ కావాలనే నిజాం కాలంనుంచి ఉన్నదని ఆయన గుర్తు చేశారు. దానికి అనుగుణంగా అప్పటి శాసనసభాపతి శ్రీపాదరావు సూచనలతో నాటి ప్రధాని పీవీ నర్సింహారావు ఆదేవాలతో సర్వేలను నిర్వహించడంతో పాటు మంజూరుకు ఆదేవాలు వచ్చాయని అన్నారు. అనంతరం రామగుండం నుంచి మణుగూరు వరకు, అలాగే మంథని నుంచి భూపాల్‌పల్లి వరకు నూతన రైల్ మార్గం చేపడుతామని అప్పట్టి రైల్వే మంత్రి లోక్‌సభలో అధికారకంగా ప్రకటించారని అన్నారు. కానీ ఇప్పట్టి వరకు దానికి కార్యరూపం దాల్చలేదని బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ రైల్వేలైన్‌కు సింగరేణి సంస్థతో పాటు తదితర సంస్థలు సహకరించాలన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో మెట్‌పల్లిలో బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటొరెడ్డితో మెట్‌పల్లి బిజెపి శ్రేణులు గురువారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, కోరుట్ల రాజు, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి రణధీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఆరుతడి పంటలతో అధిక ఆదాయం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరికి బదులుగా ప్రత్యమ్నయ పంటలతో అధిక ఆదాయాన్ని సంపాదించవచ్చన్నారు. మొక్కజొన్న, నువ్వులు, శనగలు, కుసుమ వంటి పంటల గురించి చెప్పారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు వరి యాజమన్యా పద్ధతులు, విత్తనాల ఎంపిక, శుద్ధి తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మదన్‌మోహన్, రాజేంద్రప్రసాద్, ఏవో భూంరెడ్డి, ఏఈవో ఫాజిలుద్దిన్, నాయకులు రంజిత్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## నన్నపనేని నరేందర్ దిష్టి బొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ పద్మశాలి సమాజన్ని నేత కార్మికులను అవమాన పరిచిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వెంటనే క్షమాపణ చేప్పాలని బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్నల్దాస్ భాను డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని నేతన్న చౌక్‌లో నన్నపనేని నరేందర్ దిష్టి బొమ్మను బహుజన సమాజ్‌పార్టి పట్టణ కమిటి అధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ రెండు రోజుల క్రితం చౌటప్పల్లో పోస్ట్ కార్డు సంతకాల సేకరణలో భాగంగా నేతన్న ఇంటికి వెళ్లి మగ్గంపై కూర్చుని మగ్గం పలకపై కాలు పెట్టి తెలంగాణ పద్మశాలిల కుల వృత్తిని అవమాన పరిచినపరిచాడని అన్నారు.తెలంగాణ నేత కార్మికులందరికి క్షమాపణ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అరుకాల రమేష్, తడుక భాను కొక్కుల రాజు, పొలాస లక్ష్మణ్, అనిల్ కుమార్, రాజు, రవి, అంజయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టులు భర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విద్యుత్ శాఖలో ఖాళీ పోసు ్టలను భర్తి చేయాలని టిఎస్‌యి ఈఈయి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌ఎంపి భవనంలో జిల్లా జనరల్ బాడి సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఏళ్ల తరబడి తక్కువ జీతంతో పని చేస్తున్న విద్యుత్ అనుమాన్ కార్మికుల వేతనాలు పెంచాలని అన్నారు.ఆర్టిజన్‌గా గుర్తించాలని ,ఆర్టిజన్ కార్మికలకు అర్హత ప్రకారం కన్వర్షన్ చేయాలని అన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.అగిపోయిన ప్రమోషన్లు ఇవ్వాలని జేఎల్‌ఎం 2011 కార్మికులు రావలసిన ఏరియర్స్ ఇవ్వలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం అనంతరం నూతన రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటిని ఎనుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా కర్నాల అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ ఎం లక్ష్మినారయణ, జిల్లా ఉపాధ్యాక్షులు సిరిపురం అనిల్ కుమార్,తీగల కరుణకర్,జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ నేవురి మల్లేశం,జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ దుద్దేటి రాకేష్, జిల్లా కోశాధికారి కళ్యాణ్ సంపత్ కుమార్, ఎనుకున్నట్లు నలువాల స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ అధ్యక్షుడు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# చేనేత రంగంపై విధించిన జిఎస్టీని రద్దు చేయాలి

### - టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త



చేనేత రంగంపై కేంద్ర ప్రభుత్వం విదించిన జిఎస్టీని వెంటనే రద్దు చేయాలని టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్క్‌లో టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన పరిశ్రమల యజమానులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ చేనేతపై విధించిన 5 శాతం జిఎస్టీని రద్దు చేయాలని ప్రధానమంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. 2017 నుంచి జిఎస్టీ అమలు అయినప్పటి నుంచి టెక్స్‌టైల్ రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. దేశంలో వ్యవసాయం తరువాత అత్యదికంగా ఉపాధి పొందుతున్న రంగం టెక్స్‌టైల్ రంగమన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ పవర్‌టెక్స్ పాలసీలో ఎనిమిది పథకాలు ఉండేవని ఈ పథకాలను కూడ ఇటీవల రద్దు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్‌లు వస్త్ర పరిశ్రమకు సంబందించి కొత్తకొత్త పథకాలు రూపొందించి ఆయా శాఖల ప్రభుత్వ ఆర్డర్‌లు ఆర్‌విఎం, క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్, బతుకమ్మ చీరల ఆర్డర్‌లు ఇస్తూ పరిశ్రమను కాపాడుతున్నారని అనిల్ కుమార్ పెర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం చేనేత రంగంపై విదించిన జిఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డుల ద్వారా ప్రధానమంత్రికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యజమానులు అంకారపు కిరణ్, బొద్దుల వేణు ప్రసాద్, యెల్లె లక్ష్మినారాయణ, యేముల శ్రీనివాస్, దుబాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విషపూరిత రాజకీయాలు మానుకోవాలి

### తెలంగాణ రాష్ట్రం అభివృద్దిలో దేశంలోనే మొదటి స్థానం. జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి తెలంగాణలో చేస్తున్న విషపూరిత రాజకీయాలను మానుకోవాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్‌లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి తెలంగాణకి చెందిన నలు గురు తెరాస ఎమ్మెల్యేలను అప్రజా స్వామ్యంగా డబ్బు బేరసాలతో కొనాలని విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జడ్పి చైర్‌పర్సన్ మాటా ్లడుతూ ఈ రోజు పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టే విధంగా బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వ సంస్థలన్ని అదాని, అంబానీలకు ఇచ్చే ధోరణి మోడీది అని, ప్రతి దానిని బిజినెస్‌గా చూస్తా ఉన్నారని, అందులో భాగంగానే ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేస్తున్న బీజెపి పార్టీకి ప్రజలు మంచి బుద్ధి చెప్తారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ బిజెపి అంటేనే బడా జుమ్లా పార్టీ అని, మునుగోడులో ఓడిపోతున్నామనే భయంతోనే మా ఎమ్మెల్యేలతో బేరసాలకు దిగడం సిగ్గుచేటని, మేము కేంద్రంలో ఉన్నాం,ఏమైనా చేస్తామని ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని,తెలంగాణ ప్రజలు కానీ,తెలంగాణ ఎమ్మెల్యేలు కానీ అమ్ముడుపోరని,డబ్బుకు లొంగరని స్పష్టం చేశారు.బీజెపి పార్టీ చిల్లర రాజకీయాలు మానుకోవాలని, దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందని, కేంద్రంలో ఉన్న బిజెపికి తెలంగాణ ప్రజలపై ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. ప్రభు త్వాలను కూల్చే పార్టీ బిజెపి పార్టీ అని,"తెరాసా అంటే భరోసా" అని "బిజెపి అంటే బడా జుటా పార్టీ" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,కౌన్సిలర్ ముస్కు నారాయ ణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల బిజెపి నియోజక వర్గ నాయకులు డా.ఎడ మల శైలేంధర్ రెడ్డి బిజెపి రాష్ట్ర అది నాయకత్వం పిలుపు మేరకు గురువారం మునుగోడు ఎన్నికల ప్రచారం కోసం బయలుదేరారు. నిజామా బాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌తో మీడియా సమావేశంలో పాల్గొ న్నారు. అరవింద్ మాట్లాడుతూ మునుగోడు ప్రజలు చాలా చైతన్య వంతమైన వారు అని, మునుగోడు అభివృద్ధి కోసం రాజీనామా చేసిన మునుగోడు అభ్యర్థి అయినా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని మీడియాకు తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యేల కొనుగోలు విషయాన్ని ప్రస్తావిస్తూ కెసిఆర్ నిజమైన చిత్తశుద్ధి గల నాయకుడు అయితే తన తప్పు ఒప్పుకోవాలి లేకపోతే హైకోర్టు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే మునుగోడు ప్రజల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల బిజెపి నియోజకవర్గ నాయకుడు డా.ఎడమల శైలేంధర్ రెడ్డిలతో పాటు,జగిత్యాల బిజెపి యూత్ అధ్యక్షులు కోటగిరి వినయ్ కుమార్,బండపల్లి రాజశేఖర్,ఎనగందుల కిరణ్‌కుమార్,జగిత్యాల బిజెపి,బిజెవైయం నాయకులు, నియోజకవర్గ శ్రేణులు, పాల్గొన్నారు.

## జగిత్యాల తహశీల్ చౌరస్తాలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశానుసారం కేంద్రంలోని బిజెపి తెలంగాణకి చెందిన నలుగురు తెరాస ఎమ్మెల్యేలను అప్రజాస్వామ్యంగా డబ్బు బేరసాలతో కొనాలని విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం జగిత్యాల పట్టణ తహశీల్ చౌరస్తాలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నక్క రాధ,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,పట్టణ యూత్ అధ్యక్షులు గిరి,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేషం,స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ వితరణ

## శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువు చున్న విద్యార్థులకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ వితరణ కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉదయం సమయంలో ఈ విదమైన అల్పాహారం అందించడం సంతోషకరమని జిల్లా విద్యాధికారి ఆర్ జనార్ధన్‌రావ్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు హర్షం వ్యక్తం చేసి ట్రస్ట్ వారిని అభినందించి కృతజ్ఞతలు



తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని వారు అన్నారు. పాఠశాలలో ప్రస్తుతం 106మంది విద్యార్థ లుండగా, 13రోజులకు సరిపడు రాగిజావ, బెల్లం సామాగ్రిని ట్రస్ట్ వారు పాఠశాలకు అందజేసి, మద్యాహ్న బోజన నిర్వాహకులతో ఈ జావను తయారు చేయించి నిత్యం విద్యార్థులకు ఉదయం సమయంలో అందజేయ నన్నుట్లు సమాచారం. ఈ కార్యక్ర మంలో విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ జిల్లా నోడల్ ఆఫీసర్ కన్నం రమేష్, వంతడ్పుల అంజ నేయులు, వార్డు సభ్యులు దిలీప్ కుమార్, తిరుపతిరెడ్డి, పాఠశాల ఇంచార్జీ హెడ్‌మాస్టర్ రేవతి, ఎస్ఎంసీ చైర్మన్ సంపత్, వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సత్య నారాయణ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిపై బురద చల్లే ప్రయత్నం
# నలుగురు ఎమ్మెల్యేల డ్రామా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



మునుగోడులో ఓడిపోతామని కేసిఆర్ పెద్ద డ్రామకు తెర తీశారని బిజెపి పట్టణ అధ్యక్షుడు అన్నదాస్ వేణు అరోపించారు. బిజేపి అధ్వర్యంలో గురువారం సిఎం కేసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం కార్యక్రమన్ని పోలీసులు అడ్డుకోవడంపై నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి నాయకులకు పోలీసులకు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రధాని మోడి దిష్టి బొమ్మ దగ్ధంకు ఎలాంటి అడ్డు చేప్పలేదని అన్నారు.కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం అడ్డుకోవడం జరిగిందన్నారు. బిజెపి పై బురద చల్లే ప్రయత్నమే టిఆర్ఎస్ పార్టీ నలుగురి ఎమ్మేల్యే డ్రామా అని ఆన్నారు సిరిసిల్ల పోలీసులు కేవలం టిఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని అరోపించారు.మోడి దిష్టి బొమ్మ దగ్ధం చేసినందుకు బిజెపి నాయకులు మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ డ్రామలను గమనిస్తున్నారని అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామని,బిజెపి ప్రజల్లో అదరణ మరింత పేరుగుతుందని భయంతో డ్రామలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర విష్ణు,రాజేందర్ ,కైలాస్ ,భాస్కర్,అంజన్న, శ్రీనివాస్,రాజు,హరిష్, అంకరవు రాజు, శ్రీగాదా మైసయ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు 1098కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

### -జిల్లా సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్

మానకొండూర్,ప్రభాతవార్త :




పిల్లలకు ఆపద ఉంటే వెంటనే ధైర్యంగా 1098కు ఫిర్యాదు చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్ తెలిపారు. గురువారం మండలంలోని గంగిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ లైన్ 1098, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లల చట్టాలపై, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కుల పైన లైంగిక వేధింపులు, ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ లైన్ 1098ఉచిత నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098 సీనియర్ కో ఆర్డీనేటర్ సంపత్, న్యాయవాది తిరుమలదేవి, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు రామన్న, ఆనందరెడ్డి, మురళిమోహన్, చైల్డ్ లైన్ 1098 టీమ్ మెంబర్ కుమారస్వామి, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడి దిష్టిబొమ్మను దహనం చేసిన టిఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రజాస్వామ్యాన్ని ఖునిచేస్తూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు కుట్రలకు దారితీసిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఎమ్మెల్యేలు నాట్ ఫర్ సేల్ అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు బిజెపి చేసిన చిల్లర రాజకీయాలకు వ్యతిరేకంగా అందోళనలు చేపట్టి పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద టిఆర్ఎస్ శ్రేణులు గురువారం ప్రధాని మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటాపోటీగా టీఆర్ఎస్, బాజేపీ ధర్నా

### -రహదారిపై రెండు పార్టీలు ఎదురెదురుగా నిరసన

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద కరీంనగర్, వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై గురువారం టీఆర్ఎస్ పార్టీ, బాజేపీ పార్టీ రహదారిపై రెండు పార్టీలు ఎదురెదురుగా కూర్చొని పోటాపోటీగా ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంపై టీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విమర్శ చేపట్టారు. రెండు పార్టీల నాయకులు ఒకేసారి ఎదురెదురుగా రహదారిపై కూర్చొని నిరసన వ్యక్తం చేయడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు రెండు పార్టీల నాయకులను నిరసన విరమింప జేశారు. రెండు పార్టీల నాయకుల ధర్నాతో జాతీయ రహదారిపై వాహనాలు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడినట్లు ప్రయాణీకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ శేఖర్ గౌడ్, సర్పంచ్ రోడ్డ పృధ్వీరాజ్, మధు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, దూలం కిరణ్, టీఆర్ఎస్, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## తపాలాశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తపాలాశాఖ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్‌మాస్టట్ దురిశెట్టి రాజేశం తెలిపారు. గురువారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఆజాద్ హిందూ సేన, తపాలశాఖ సంయుక్త నిర్వహణలో టాటా ఇన్సూరెన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజేశం మాట్లాడుతూ సంవత్సరానికి 399రూ.ల భీమా చెల్లించి రోడ్డు ప్రమాదాలు, పాముకాటు, గుండె పోటు, విద్యుత్‌ఘాతంతో పాటుగా పక్షవాతం లాంటి వ్యాధులకు గురైతే పదిలక్షల వరకు పరిహారం అందుతుందన్నారు. అలాగే సుకన్య సమృద్ధి యోజన జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన లాంటి పథకాలు కూడా తపాలశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని అర్హులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భీమా చేయండి ధీమాగా ఉండండి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో విష్ణువర్ధన్ రాజు, బండి రవీంధర్, మహేష్, నరేష్, కొటూరి లక్ష్మణ్, దురిశెట్టి రవీంధర్‌లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలుకు బిజెపి కుట్ర

### - టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



టిఆర్ఎస్(బిఆర్ఎస్) ఎమ్మెల్యేల కొనుగోలుకు బిజెపి కుట్ర పన్నిందని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌తో ఢిల్లీ పీఠం కదులు తుందనే బిజెపి కుతంత్రం పన్నిందని బిజెపి ప్రలోభాలకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లొంగరని తెలిపారు. బిజెపి కొనుగోలు కుట్రను భగ్నం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. బిఆర్ఎస్‌తో కెసిఆర్‌కు ఆదరణ పెరుగుతుందనే బిజెపి కుతంత్రాలకు పాల్పడుతుందని ధనస్వామ్యంతో బిజెపి కొనుగోళ్ళ పర్వంను ప్రారంభించిందని ప్రజాస్వామ్యంతో పరిహాసమాడుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను తెర్లు కానివ్వమని కోట్లాడైనా కాపాడుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ప్రజలే తగిన బుద్ది చెబుతారాని తెలిపారు.

## సోషల్ ఇంజనీరింగ్‌ను ప్రయోగంలోకి తెచ్చి రేవంత్‌రెడ్డి సిఎం చేయాలి

### -రాహుల్ గాంధీకి లేఖరాసిన మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సోషల్ ఇంజనీరింగ్‌ను ప్రయోగంలోకి తెచ్చి పిసిసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయ వాది కొమొరెడ్డి రాములు గురువారం రాహుల్ గాంధీకి బహి రంగలేఖ వ్రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేసే జూడో యాత్ర పట్ల భారత ప్రజలు హర్షిస్తున్నారాని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు ప్రజలు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలను సమీకరించి గెలుపుకు దోహదపడుతామని తెలిపారు. తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో రెండు జనరల్, ఒక ఎస్సి రిజర్వుడు, మూడు అసెంబ్లీ సీట్లు ఉన్నాయని 2018లో ఎమ్మెల్యే టికెట్లు సోషల్ ఇంజనీరింగ్‌ను తుంగలో తొక్కి టికెట్స్ ఇచ్చినందుకు జరిగిన ఘోర పరాజయాన్ని విశ్లేషించి 2004 నుండి నేటి వరకు ఐదు సార్లు జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో తండ్రి కొడుకులకు టికెట్ ఇవ్వడం, టికెట్ ఇవ్వని పక్షంలో రెబల్ పోటీ చేయడం కోరుట్ల నియోజకవర్గంలోని 91శాతం ఓటర్లను కోపగ్రస్థులను చేసి జిల్లాలో ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు ఘోర ఓటమిని చవిచూశారాన్నారు. ఇదే ప్రయోగం తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో చేయకుండా సోషల్ ఇంజనీరింగ్‌ను ప్రయోగంలోకి తెచ్చి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలిని బహిరంగ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

## నేత్రదానంతో ప్రశాంత్ కళ్లు సజీవం



**చొప్పదండి ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన రాయవేణి ప్రశాంత్ కరెంటు షాక్‌తో మరణించడంతో ఆయన తల్లిదండ్రులు ప్రశాంత్ నేత్రాలను దానం చేశారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ చొప్పదండి వారికి సమాచారం అందించడంతో వారు ఆయన నేత్రాలను సేకరించి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా పుట్టెడు దు:ఖంలో ఉదారాతను చాటిన మృతుని కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కొల్లూరి జితేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మెడిపల్లి



**చొప్పదండి ప్రభాతవార్త**

మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన రాయవేణి ప్రశాంత్ విద్యుత్ షాక్‌తో మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వారిని ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మునిగాల రాజేందర్, కోలపూరిశ్రీకాంత్, రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్



**చొప్పదండి ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలో ఇంటి పన్నులు తగ్గించాలనే డిమాండ్ ఐక్యకార్యచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో స్వచ్ఛందంగా బంద్ సంపూర్ణమైంది. ఈమేరకు పట్టణంలోని వర్తక, వాణిజ్య, వ్యాపార, కిరాణాలు పెట్రోల్ బంక్‌లు వైన్స్‌లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఐక్యకార్యచరణ సమితి నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఇంటి పన్నులను భారీగా పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ఇంటి పన్నులను తగ్గించాలని కోరారు. మున్సిపాలిటి పాలకవర్గం పన్నులను తగ్గించాలని తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపాలని వారు కోరారు.

## చాకుంటలో రాస్తారోకో



**చొప్పదండి ప్రభాతవార్త**

మండల పరిదిలోని చాకుంట ఎక్స్‌రోడ్‌లో టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి నాయకులు పార్టీలో చేర్చుకునేందుకు మంతనాలు చేయడాన్ని నిరసిస్తూ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆదేశాల మేరకు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల రాజశేఖర్, పెద్ది శంకర్, నెరుమట్ల మల్లేశం, బందారాపు అజయ్‌కుమార్ గౌడ్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, పెద్దెల్లి అనిల్, చీకట్ల లచ్చయ్య, మావురం మహేష్, పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత రాగిజావ పంపిణి



**రామడుగు ప్రభాతవార్త**

మండలంలోని వెదిర జిల్లా వ రి ష త్ పా ం ‌ శా ల లో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆద్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉదయపు పోషకాహార పానీయ సేవ కార్యక్రమంలో భాగంగా రాగిజావ పంపిణి చేశారు. రాగి జావ వల్ల విద్యార్థులకు పోషక విలువలు పెరుగుతాయని సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. రాగి జావాకు కావల్సిన గ్లాసులను పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత కుమారుడు లెముయెల్ కన్న హైద్రాబాద్‌కు చెందిన మణికొండలోని ఐటిసి కంపెని ఏఇ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కమల, ప్రైమరి స్కూల్ హెచ్‌ఎం ప్రవీణ్, గ్రామ సర్పంచ్‌తీగల సంగీత ఎంపిటిసి అనిల్, ఎస్ ఎం సి చైర్మెన్ నాగరాణి, ఎంఇఒ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రణాళికా చైర్మన్‌ను కలిసిన ఎంపీపీ



**చొప్పదండి ప్రభాతవార్త**

చొప్పదండి ఎంపిపి ప్రణాళిక సంఘం చైర్మెన్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ మేరకు మండలంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనులు చాలాకాలంగా పూర్తి అయ్యి డబ్బులు చెల్లించక పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి బిల్లులు వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఆదేశించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమతుల్య పోషకాహారంతోనే ఆరోగ్యం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

టిబి వ్యాధి గ్రస్తులు ఆరోగ్యకర, చక్కటి ప్రణాళిక మేర సమతుల్య పోషహోకారంతీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి పాల్గొని టిబి వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులను, వరద బాధితులకు ఇంటి సామాన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ద్వారా దాతలు అందించిన నిత్యవసర సరుకులు 3 కేజీల బియ్యం, కిలో పప్పు, లీటర్ ఆయిల్, 30 కోడి గ్రుడ్లను వ్యాధిగ్రస్తులకు అందించారు. జిల్లా వైద య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, రెడ క్రాస్ సొసైటీ కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బండా బాబు రావు, ఈ.శ్రావణ్, జి.మాధవి, కాంపెల్లి ప్రవీణ్ కుమాం ఆర్.శశాంక, జి.రామచంద్రారెడ్డి, డివిఎస్ మూర్తి, రెడ్‌క్రాస్ సభ్యులు పి.శ్రీకాంత్, అచ్చుత్ తదితరులున్నారు.

## అనుమతులను సకాలంలో అందించాలి

**– అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో అందజేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోనితన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణజిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన మూడు సేవా రంగ యూనిట్లకు 8.2లక్షల పెట్టుబడి రాయితీని అదనపు కలెక్టర్ మంజూరు చేశారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిఎం మధుసూదన చారి, లీడ్ బ్యాంక్ వెంకటేష్, కమర్షియల్ ట్యాక్స్ వేణుగోపాల్, ఎస్ఎఫ్‌సి బ్రాంచి పొల్యూషన్ కంట్రోల్ బిక్షపతి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూదనశర్మ,రంగారావు,శ్రీనివాసరావు, అధికారులున్నారు.

## బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**రామడుగు ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజేపి నేతలు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూడటం నీచమైన చర్యల అని మండల టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో బిజేపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, గంట్ల వెంకట్‌రెడ్డి, పంజాల జగన్‌మోహన్ గౌడ్, సయిండ్ల కరుణాకర్, తడగొండ నర్సింగ్‌బాబు, రాగం లచ్చయ్య, ఎడవెల్లి మల్లేశం, బూత్కురి కాంతా తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం



**చొప్పదండి ప్రభాతవార్త**

దళిత సోదరులు అందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాల మహానాడు అద్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు. ఈ మేరకు పట్టణ కేంద్రంలో మాల మహానాడు కార్యాలయంలో సంఘం 17వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జెండా ఎగురవేసి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘ సభ్యులు శంబయ్య, ఎల్లయ్య, కడారి గంగరాజు, కడారి రాజలింగం, కనుకయ్య, నర్సింగం, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అశోద రాజయ్య,సహాయ కార్యదర్శి కె. రాజు, పి.కనుకయ్య, కోశాధికారి నర్సయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల నరేష్, వెదురుగట్ట అద్యక్షులు శంకరయ్య, బి. రాజయ్య, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఎమ్మెల్యేల కొనుగోలుకు కుట్ర

**– పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఓటమి భయంతోన ఎమ్మెల్యేల కొనుగోలుకు బిజెపి కుట్ర చేసిందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రకు నిరసనగా పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం పెద్దపల్లి చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోన కేంద్ర ప్రభుత్వం తెరాసా ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని, అధికారం కోసం రాష్ట్రాలలో చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జడ్పిటిసి బండారు రాంమ్మూర్తి, టిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాజ్మీన్ సుల్తాన్ మోబిన్, కౌన్సెలర్లు లైసెట్టి బిక్షపతి, దేవనంది రమాదేవి, పెంచాల రమాదేవి, శ్రీధర్, పెద్ది గీతాంజలి వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, షామెదా అంజూమ్, సాబీర్ ఖాన్, రేవెల్లి స్వామి, ఎస్ఎం అమ్రేష్,పునుకొండ సుజాత సునీల్, హబీబ్ బేగం ఖదీర్ ఖాన్, నూర్జహాన్ అష్రఫ్, ఎండి.రహీం, రామగిరి చంద్రమౌళి, వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులున్నారు.

# మున్సిపల్ డిపార్ట్మెంట్ విధులలో చేరిన జూనియర్ అసిస్టెంట్

### - (విఆర్వో)లకు శిక్షణ కార్యక్రమం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, టిఎస్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఇటీవల మున్సిపల్ డిపార్ట్మెంట్ విధులలో చేరిన జూనియర్ అసిస్టెంట్ (గ్రామ రెవెన్యూ అధికారులు)లకు గురువారం జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జి.రవి శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టబడే కార్యక్రమాలు, పట్టణ ప్రగతి కార్యక్రమాలు, విధుల నిర్వాహణ ,ఉద్దేశ్యం, తెలంగాణకు హరితహారం, నర్సరీల నిర్వాహణ, మొక్కలు నాటు విభాగం, స్వచ్ఛ భారత్ విభాగంలో పరిశుభ్రత, ప్రజా మరుగుదొడ్ల నిర్వాహణ, పారిశుద్ధ్య విభాగంలో రోజువారి పారిశుద్ధ్య పనులు, రోడ్లు, వీదుల్లో క్లీనింగ్, చెత్త సేకరణ, తడిచెత్త, పొడిచెత్త కేంద్రం నిర్వాహణ, కౌన్సిల్ సమావేశపు నిర్వాహణ, తీర్మాణాలు వాటి అమలు, పట్టణ ప్రణాళిక విభాగంలో రోడ్ల విస్తరణ, భవన నిర్మాణాల అనుమతులు,





ఇంజనీరింగ్ విభాగంలో త్రాగునీటి సరఫరా, ఇంకా తదితర అంశాలపై పలువురు అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ విధుల్లో చేరిన గ్రామ రెవెన్యూ అధికారులు తెలంగాన మున్సిపాలిటీ చట్టం-2019 ను అవగాహన చేసుకోని తదనుగునంగా విధులు నిర్వహించాలని, ఇట్టి శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలు తమ తమ రోజువారి విధుల్లో ఉపయోగపడగలవని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు పాటించి, విధులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలోజగిత్యాల మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎండి అయజ్, మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ ఎస్.సమ్మయ్య,రాయికల్ మున్సిపల్ కమిషనర్ జి.సంతోష్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.రమేష్, మెప్మా ఎఓడి శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు,మున్సిపల్ ఇంజనీర్లు, అకౌంటేంట్లు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరుల త్యాగాలు మరువలేనివి

### - భారత్ సురక్ష సమితి నాయకులు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం పోలీస్ అమరుడు బిగ్యాని ప్రకాష్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ సమాజ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. సంఘ విద్రోహశక్తులనున, తీవ్రవాద కార్యకలాపాలను అణచివేయడంలో రాత్రి అనకా పగలనకా నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు ఏసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథం, మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, సింగం గంగాధర్, కొత్తకొండ బాలన్న, అంజన్న, సిరిపురం గంగారాం, దుబ్బరాజం, వనమాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**చందుర్తి, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్గౌడ్ అన్నారు. చందుర్తి మండలంలో గురువారం టిఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయన్నగారి నారాయణ, ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్గౌడ్లు మాట్లాడుతూ జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ను రద్దుపరిచి ఓపిఎస్ను పునరుద్దరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న మూడు డిఎలను మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏళ్ల తరబడిగా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు లేక ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. రెగ్యూలర్ ఎంఈవోలు, డిప్యూటీ ఈవోలు, డిఈవోలు లేక పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఒక ఎస్జిటి ఉపాధ్యాయుడుగా నియామకం కాబడిన ఉపాధ్యాయుడు అదే క్యాడర్లో పదవీ విరమణ చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని క్యాడర్లకు చెందిన ఉపాధ్యాయులకు వెంటనే బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో అమల్లోని లోపాలతో అనేక మంది ఉపాధ్యాయులకు నష్టం జరిగిందన్నారు. నిలిచిపోయిన 13 జిల్లాల స్పౌజ్ కేసులను తిరిగి అనుమతించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాటశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నచోట విద్యావాలంటీర్లను నియమించాలన్నారు.



ప్రాథమిక విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన (ఎఫ్ఎల్ఎన్) తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తూ, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని ్న తప్పకుండా నియమించాలన్నారు. అలా చేసినప్పుడే ప్రాథమిక విద్య బలపడుతుందన్నారు. ప్రాథమిక విద్య సరైన విధానంలో లేనప్పుడు ఉన్నత విద్య ఎలా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలను ఆకలింపు చేసుకొని ప్రతి పాఠశాలకు ఒక పారిశుధ్య కార్మికున్ని నియమించాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించాలన్నారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం రవికుమార్, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతుగంటి రమేష్, జిల్లా కౌన్సిలర్ ఇప్పకాయల ప్రకాష్, వికృతి లక్ష్మీనారాయణగౌడ్, జగన్నాథచారి, నరేందర్, ఖదీర్, జ్యోతిరాణి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బస్ స్టేషన్లో ఆర్టీసీ విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ బస్ స్టేషన్లో విజిలెన్స్ ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. డిపో మేనేజర్ సమక్షంలో బస్ స్టేషన్లో షాపులలో తనిఖీ నిర్వహించి నిబంధనలు పాటించని పలువురు దుకాణదారులకు జరిమానాలు విధించారు.

# ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలోని నర్సింగాపూర్, రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలను జిల్లా సెక్టోరియల్ అధికారి బాలచందర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా కృత్యాధార బోధన విద్యార్థులలో సంపూర్ణమైన భాష సామరా ్థ్యల సాధనపైన దృష్టిపెట్టాలని సూచించారు. తద్వారా విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధి జరిగి విద్యా లక్ష్యాల సాధనకు మార్గం సుగమం వుంటుందని పేర్కొన్నారు. అనంతరం మన ఊరు- మన బడి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి వినయ్, ప్రధానోపాధ్యాయులు వంకాయల లక్ష్మిరాజం, చంద్రశేఖర్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామగుండంలో సీవేజ్ ట్రీట్మెంట ప్లాంట్స్ ఏర్పాటు చేయండి

### - చీఫ్ సెక్రటరీకి రామగుండం మాజీ మేయర్ కొంకటి వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశ్రామిక వ్యర్థ జలాలు, రసాయనిక వ్యర్థ జలాలు, మురుగునీటి జలాలు, డ్రైనేజీ వ్యర్థ జలాలను శుద్ధి చేసే సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (ఎస్టిపి)లను ఏర్పాటు చేసి శుద్ధ జలాలను గోదావరిలో కలిసే విధంగా చేయాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ విన్నవించారు. సిఎం కెసిఆర్ మానస పుత్రిక అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వలన సాగునీటి, తాగునీటి కల నెరవేరి, ఎన్నో లక్షల ఎకరాల భూమి సాగు జరుగుతూ లక్షలాది మంది రైతుల జీవితాలలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, సింగరేణి, ట్రాన్స్, జెన్కో పరిశ్రమలున్నాయని, కార్పొరేషన్ పట్టణ జనాభా సుమారు 6లక్షల వరకు ఉంటుందని, వీరు వివిధ వృత్తు చేసుకుంటూ జీవనం గడుపుతూన్నరని, కాళేశ్వరం ప్రాజెక్ట్లో భాగమై ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి సుందిల్ల బ్యారేజీ మధ్యలో గల గోదావరి పరివాహక ప్రాంతంలో రామగుండం కార్పొరేషన్ ఉందని, స్థానిక గోదావరి నీటిని పారిశ్రామిక ప్రాంత ప్రజలు తాగు, నిత్యవసరాలకు మాత్రమే కాకుండా చుట్టూ పక్కల రైతులు సాగుకు వాడుతున్నారని తెలిపారు. గోదావరిలో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్ నుంచి విడుదలయ్యే పారిశ్రామిక రసాయనిక జలాలు, సింగరేణి, ట్రాన్స్కో, జెన్కో నుంచి విడుదలయ్యే మురుగునీటి, డ్రైనేజీ వ్యర్థాలు నిల్వ ఉంచిన నీటిలో నేరుగా కలుస్తున్నాయని, ఇక్కడ ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు జలాలను పరిశీలించి ఈ నీరు గ్రేడ్ డి రకమైనవని, వీటిని తాగు, నిత్యవసరాలకు ఉపయోగకరంగా లేవని రిపోర్ట్ ఇచ్చారని, దీన్ని పత్రికా



ముఖంగా కూడా ప్రకటన చేశారని తెలిపారు. తాను మేయర్గా పని చేస్తున్న కాలంలో పారిశ్రామిక వ్యర్థ జలాలను, రసాయనిక జలాలను, మురుగునీటి జలాలను, డ్రైనేజీ మురుగు నీటి జలాలను నేరుగా గోదావరిలో కలవకుండా ఏ విధంగా చేయవచ్చునో ఆలోచన చేసి, రామగుండం కార్పొరేషన్ ద్వారా బ్లూ స్ట్రీమ్ అనే సంస్థ ద్వారా డిపిఆర్ సుమారు 350 కోట్ల అంఛనాలతో తయారు చేయించి, రిపోర్టును ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రభుత్వం తనను, అప్పటి కమీషనర్ జాన్ శ్యాంసన్, ఇఇ మహేందర్ను నాగ్పూర్లోని విశ్వరాజ్ అనే సంస్థ ఎస్టిపిలపై అవగాహన కొరకు పంపడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత తన పదవీ కాలం అర్థాంతరంగా ముగియడం వల్ల ఏ స్థితిలో కార్యాచరణ సాగుతుందో తనకు తెలియరాలేదని, బ్లూ స్ట్రీమ్ సంస్థ డిపిఆర్ ఇచ్చినప్పుడు కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉండి నీరు పారుతుండేవని, ఆ రోజుల్లోనే ఎస్టిపిల ఆవశ్యకతను తాను గుర్తించానని తెలిపారు. కలుషితమైన గోదావరి నీరు తీసుకోవడం వల్ల ఇక్కడ కార్మిక కుటుంబాలే కాకుండా చాలా మంది ప్రజలు వివిధ వృత్తులు నిర్వహించుకుంటూ జీవనం కొనసాగించే పేద మధ్య తరగతి ప్రజలు, వారి ఆరోగ్య సమస్యలతోపాటు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత ం ఎస్టిపిలను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ వినతి ద్వారా కోరారు.

### ఆన్లైన్ యోగా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**రుద్రంగి, ప్రభాతవార్త :** శ్రీ సత్యసేవ యోగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఆన్లైన్ యోగా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని యోగా గురువు సిహెచ్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమయ్యే యోగా శిక్షణ తరగతులు 21 రోజులు కొనసాగుతాయని తెలిపారు. 12 సంవత్సరాల నుండి 85 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతిఒక్కరూ రూ.300 రిజిస్ట్రేషన్ చెల్లించి ఇంటివద్ద నుండే యోగా నేర్చుకోవచ్చని సూచించారు.

# పంచాయతీల్లో పైసలు లేక పనులేట్లా చెయాలె

### -సిబ్బందికి జీతాలు ఇయ్యలేని పరిస్థితి
### -సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల గోడు



కోనరావుపేట,ప్రభాతవార్త

నాలుగు నెలలుగా పంచాయతీలకు వచ్చే నిధులు రాకపోవడంతో పనులు ఎట్లా చేయాలనీ సర్పంచ్‌లు తమ గోడును వెల్లబుచ్చారు. నిధులు లేక పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని సర్పంచ్‌లు వాపోయారు.గురువారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో ఎంపీపీ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్‌లు తమ సమస్యలను ఏకరవు పెట్టారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే ప్రతి నెల బడ్జెట్‌ను నాలుగు నెలలుగా కేటాయించకపోవడంతో గ్రామల్లో ఎలా పారిశుద్ధ్య పనులు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి నిత్యం చెత్త సేకరణలో ట్రాక్టర్‌కు డీజిల్, ప్రతినెల కిస్తీలు ఎలా కట్టాలని సర్పంచ్‌లు ప్రశ్నించారు. మామిడిపల్లి గ్రామంలోని శ్రీరాములపల్లెలో కొద్ది రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని సర్పంచ్ భారతి సభ దృష్టికి తీసుకవచ్చింది. అదేవిధంగా మూడు నెలల ఒక్కసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశంలో తమ సమస్యలను విన్నవిస్తే, సంబంధిత అధికారులు పలువురు సభకు డుమ్మా కొడితే ఎలా అని సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు. ప్రతి సభలో ఇలానే జరుగుతున్న ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆరోపించారు. గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకోని, పంచాయతీలకు నిధులను వెంటనే విడుదల చేసేలా సభ తీర్మాణం చేయాలనీ మండల సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోప్ప పర్శయ్య, మర్తన్‌పేట సర్పంచ్ వంశీరావు డిమాండ్ చేశారు. అనంతరం జడ్పీ అధ్యక్షురాలు నాల్యాకొండ అరుణ మాట్లాడుతూ ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అప్పడే మండలాభివృద్ధి చెందుతుందన్నారు. సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించేలా తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో రామకవృష్ణ, ఆయశాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో పర్యటించనున్న వైఎస్సార్ పార్టీ అధినేత్రి షర్మిల

మల్లాపూర్ - ప్రభాతవార్త :



వైఎస్సార్ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్ర ఈనెల 28న బాదనకుర్తి నుండి మొదలై మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్, సంగెం, దాంరాజ్‌పల్లి, మల్లాపూర్, కుస్తాపూర్, సిరిపూర్, రాఘవపేట్ మీదుగా సాగనున్నట్లు వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రస్థానం పేరుతో వైఎస్సార్ పార్టీ అధినేత్రి షర్మిల చేపట్టనున్న పాదయాత్రలో మల్లాపూర్ మండల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, దివంగత నేత రైతు బిడ్డ రాజన్న కూతురును ప్రజలు ఆశీర్వాదిస్తారాని ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి వ్యక్తి వైఎస్ షర్మిల పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

వేములవాడ, ప్రభాతవార్త :



బిజెపి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ దొంగే దంగ అన్నట్లుగా కేసీఆర్ డ్రామాలు ఉన్నాయని తెలిపారు. బిజెపి ఎదుగుదలను మరువలేక కేసీఆర్ అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను మద్యానికి బానిసలు చేసి నిరంకుశ పాలన చేస్తున్న తెరాస ప్రజలు దహనం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనే కర్మ బిజెపికి లేదన్నారు. మునుగోడులో ఓటమి చెందుతామనే కుట్రతోనే ఎమ్మెల్యేల అంశం తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. దేశం కోసం ధర్మం కోసం ప్రధానమంత్రి మోడీ అలుపెరగకుండా అహర్నిశలు కృషిచేస్తున్నాడని కొనియాడారు. తెరాస చర్యలకు బిజెపి ప్రతిచర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, కృష్ణస్వామి, పిన్నింటి హన్మాండ్లు, రామతీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్, మనోజ్, బిళ్ల కృష్ణ, పరమేష్, రవికిశోర్, నామాల శేఖర్, కోరెపు నరేష్, రాహుల్, నవీన్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్ గ్రామంలో 82రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నూతన మండల కేంద్ర ఏర్పాటు కొరకు రిలే నిరహార దీక్షలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. గ్రామస్థులంతా కలిసి రిలే నిరహర దీక్షను కొనసాగిస్తుండగా గురువారంతో 82వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మండలానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న జగ్గాసాగర్ గ్రామాన్ని వెంటనే నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మునుగోడులో కెసిఆర్
# దిష్టిబొమ్మ దహనం

### ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఫాంహౌస్ హైడ్రామా...
### గొల్లపల్లి మండల బిజెపి నాయకులు కస్తూరి సత్యం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యేలతో ఫాంహౌస్ హైడ్రామా ఆడుతున్నారని గొల్లపల్లి మండల బిజెపి నాయకులు,ధర్మపురి కన్వీనర్ కస్తూరి సత్యం పేర్కొన్నారు.మునుగోడు అసెంబ్లీ పరిధిలోని నాంపల్లి మండలం గట్లమల్లెపల్లి గ్రామంలో కెసిఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేసిన గొల్లపల్లి మండల బిజెపి నాయకులు,ధర్మపురి కన్వీనర్ కస్తూరి సత్యం.అనంతరం సత్యం మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు విషయంపై హైడ్రామా ఆడుతున్నారని,బిజెపి పార్టీకి తెరాస ఎమ్మెల్యేలను కొనాల్సిన అవసరం లేదని,ఆ నలుగురు ఎమ్మెల్యేలను నెత్తిమీద రూపాయి పెట్టి అమ్మకానికి పెట్టినా,అర్ధ రూపాయికి కూడా ఎవ్వరు కొనరని సత్యం ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో తెరాస ప్రమేయం లేదని యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేయాలని ఎంపి బండి సంజయ్ సవాల్ విసరగా,ఇప్పటివరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నుండి కానీ,మంత్రి కెటిఆర్ నుండి కానీ ఎలాంటి స్పందన రాకపోవడం సిగ్గుచేటని, మునుగోడు ప్రజలు ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.మునుగోడు ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి మెజారిటితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యం,స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ మంచె రాజేశ్,గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతుల గంగారాం,కార్యదర్శి సంకటి గంగరాజం,కొక్కు లక్ష్మణ్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పశువైధ్యాదికారి గోపాలకృష్ణమూర్తి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జెడ్పి క్యాంపు కార్యాలయంలో జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను జిల్లా పశువైద్య అధికారి గోపాల కృష్ణమూర్తి, సూపరిండెంట్ అశోక్ కుమార్‌లు గురువారం పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

## కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతున్నామని భయంతో బీజేపీ నీ బదనం చేయాలని చూస్తున్నారని ఇలాంటి చర్యలు మానుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు దమ్ముంటే ఇది డ్రామా కాదు నిజం అని నిరూపించుకోవాలన్నారు. కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి వాళ్లని ఢిల్లీ కేంద్రంగా వచ్చారని అసత్యం చెప్పి వచ్చిన వాళ్లు బీజేపీ పంపించారని ప్రచారం చేయడం సిగ్గు చేటని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి సాక్షిగా ప్రమాణం చేయని సవాల్ విసిరితే ఇంతవరకు స్పందించని నువ్వు అదే విధంగా ప్రగతి భవన్‌లో గత నాలుగురోజుల సీసీ ఫుటేజ్‌లను, అక్కడ దొరికిన ఎమెమ్మల్యేల కాల్ రికార్డులను బయటపెట్టాలని అవసరమైతే సిట్టింగ్ జడ్జీలతో న్యాయ విచారణ చేపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బింగి వెంకటేష్, నాయకులు మాసం ప్రసాద్, రాచమడుగు శ్రీనివాస్‌రావు, సుదవేని మహేష్, ఉదయ్, రాజేందర్,శంకర్, రాజేష్, నరేందర్, గోపాల్, ప్రేమ్, సంతోష్, సాగర్, శ్రీనివాస్, సంతోష్, శివ, ప్రశాంత్, నరేష్, సాయి, వెంకట్, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ్ బిల్డింగ్‌పై అవగాహన

కథలాపూర్, ప్రభాతవార్త



పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్‌పై రెండు రోజుల పాటూ అవగాహన కల్పిస్తున్నట్లు డీపీఎం ఐబి అండ్ బీఎల్ మానిక్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యుల వ్యక్తిగత కలలు, వీఓఎంఎస్ స్థాయిలో కలల క్రోడీకరణ చేసి గ్రామ సంఘాల విజన్‌లు తయారు చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో మండల స్థాయిలో 33గ్రామ సంఘాల కలలను వారు ప్రెజెంటేషన్ చేయడం ఆ కలలను క్రోడీకరించి మండల సమాఖ్య విజయ్‌లను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీయం వెంకటేష్, డీపీయం వనజ, ఏపీయం నరహరి, సీసీలు అంజయ్య, విజయ, నిర్మల, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్ముడు పోయే వాళ్ళం కాదు, ఆత్మాభిమానం ఉన్న వాళ్ళం

### - బిజెపివి కుటిల రాజకీయాలు
### - మండల టిఆర్ఎస్ నాయకులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం రోజున టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి పార్టీ ప్రలోభాలకు గురిచేయడాన్ని విమర్శిస్తూ మండల కేంద్రంలో బిజెపి దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో ఓటమి తప్పదనే భయంతోనే బిజెపి పార్టీ నీచపు రాజకీయాలకు తెరలేపిందన్నారు. తెలంగాణ కేసీఆర్ అడ్డా అని అన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా బిజెపి పార్టీ గెలిచే ప్రసక్తే లేదని మండిపడ్డారు. దేశంలో కేసీఆర్ ప్రభుత్వం రావాలని, ఆయన నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు. గులాబీ సైనికులు అమ్ముడుపోయేటోళ్లు కాదు, ఆత్మాభిమానం ఉన్నోళ్లు అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం అనే ప్రయత్నం బీజేపీ నీచపు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. మహారాష్ట్రలో లాగా ఇక్కడ కుటిల రాజకీయాలు చేద్దామంటే చూస్తూ ఊరుకోమని తెలిపారు. పైసా, అధికార మదంతో గెలవాలనుకుంటే రాష్ట్ర ప్రజలు బీజేపీని పాతర వేయడం ఖాయమన్నారు. బిజెపి పార్టీ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఎన్ని కుటిల రాజకీయాలకు పాల్పడిన మునుగోడులో టిఆర్ఎస్ విజయం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అనిత రవీందర్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, మిరాల భాస్కర్ యాదవ్, ఆత్మకూరి చంటి యాదవ్, బండి దేవేందర్ యాదవ్, నల్లగొండ ప్రవీణ్, కొక్కిరాల ఆగంరావు, సిలువేరు సంజీవ్, నక్క రవి, నీరటి బాబు, దొంతనవేణి చంద్రరావు, నూలుగొండ శ్రీనివాస్, కనకరాజు, అరవింద్ రమేష్, హమీద్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

*రుద్రంగి, ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం కూలగొట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుచేటని రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు విమర్శించారు. రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను డబ్బుతో కొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నిందని, అందులో భాగంగానే టిఆర్ఎస్ ఎమ్మెల్యేల వద్దకు డబ్బు మూటలతో బిజెపి రాయబారులను పంపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిందని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని వారన్నారు. కానీ తెలంగాణ ఎమ్మెల్యేలు డబ్బుకు అమ్ముడుపోయే స్థితిలో లేరని, ఇప్పటికైనా ప్రజలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని గమనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దెగావత్ తిరుపతి, నాయకులు కేసిరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల నారాయణ, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, శ్రీను, కొడగంటి శ్యామ్, గొళ్ళెం నర్సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## చందుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఉదయం టిఆర్ఎస్ నాయకులు బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా అదే చోట ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ ద్రోహులు టిఆర్ఎస్‌లో చేరి కేవలం తమ స్వార్థం కోసమే తప్ప ఏ ఒక్కరూ ప్రజల కోసం పనిచేయడం లేదని, టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఒక బూటకం అన్నారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోతామనే భయంతోనే బిజెపిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. చందుర్తి మండలానికి ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు తీసుకురాలేదని, ఏ ఒక్క దళితునికి మూడెకరాల భూమి ఇప్పించలేదని మీరు ఎలా నాయకులవుతారని ప్రశ్నించారు. దళితబంధు పథకం పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు మ్యాకల మహిపాల్, పెరుక గంగరాజు, సిర్రం తిరుపతి, మటకం మల్లేశం, కంబల్ల సతీష్, లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్, ఒరగంటి విజయ్, తీపిరెడ్డి మనోహర్‌రెడ్డి, ఐతం వంశీ, బందెల వెంకన్న



రమేష్, ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, మరాఠి మల్లిక్, సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, బత్తుల కమలాకర్, గట్టు లక్ష్మీనారాయణ, ప్రసాద్, దారం బాల్‌రెడ్డి, పోతరాజు నాగేశం, సిరికొండ మల్లయ్య, అజయ్, గుడిసె రమేష్, మహేందర్, శ్రీనివాస్, కొమ్ము రమేష్, ఆనందం, రాజేశం, మట్టపల్లి భూమయ్య, కత్తి శ్రీనివాస్, బాపురావు, మర్రి భూమయ్య, విద్యాసాగర్‌రావు, మేడిశెట్టి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ దిష్టిబొమ్మను గురువారం టిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ రాజనీతిని కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సింది పోయి రాష్ట్రాలను తద్వారా దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న బిజెపి బుధవారం హైదరాబాద్ కేంద్రంగా డబ్బులు ఆశజూపి నలుగురు తెరాస ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పీఠాధిపతులు, మఠాధిపతులను పంపి బేరసారాలు కుదిర్చే సందర్భం:లో మన తెలంగాణ గడ్డమీద పుట్టిన ప్రతి బిడ్డ తెలంగాణ వాదానికి మాత్రమే కట్టుబడి ఉన్నారని తెలిపారు. నీతిమాలిన బిజెపి మొండి వైఖరిని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో తెరాస ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొనాల శ్రీనివాస్‌రావు, నాయకులు బైరగోని



సంఘం అధ్యక్షులు బోయినిపెల్లి రాగుల అంజయ్య, ముస్తాబాద్ మాజీ మండల అధ్యక్షుడు సుద్దాల దేవయ్య, నరేష్, మల్లయ్య, తిరుపతి, రంజిత్, నేరెళ్ల మల్లయ్య, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

**తంగళపల్లి, ప్రభాతవార్త :** బోయినపల్లి మండలంలోని రాళ్ళ రామన్నపేట గ్రామంలో రజక కుటుంబానికి చెందిన మల్యాల లచ్చయ్య ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి రజక సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్ ఆర్థికసాయంగా 50 కిలోల బియ్యం, వెయ్యి రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా లచ్చయ్య కుటుంబ సభ్యులు దుబ్బాక రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక



## నవంబర్ 7న రుద్రంగి శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణోత్సవం

*రుద్రంగి, ప్రభాతవార్త :*

నవంబర్ 7వ తేదీ నుండి రుద్రంగి శ్రీలక్ష్మీనృసింహస్వామివారి కళ్యాణోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్, పాలకవర్గం సభ్యులు తెలిపారు. నవంబర్ 7 నుండి 9వ తేదీ వరకు స్వామివారి జాతర వేడుకలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. నవంబర్ 7 సోమవారం సాయంత్రం 6.01 ని.లకు అశ్విని నక్షత్రయుక్త శుభ మేషలగ్న గోధూళికా సుముహూర్తమున శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవం, నవంబర్ 9 బుధవారం రోజున శ్రీస్వామివారి రథోత్సవ వేడుకలు అనంతరం తిరునాళ్ళ(జాతర), అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## మిత్రుని కుటుంబానికి అండ...

### -1996-97 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు ఆర్థికసాయం అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఎస్కే



మలాన్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని 1996-97 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందజేసిన మిత్రులకు మలాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి భాస్కర్‌గౌడ్, పత్యం ముత్యం, పత్యం పెద్ద ముత్యం, కోడిముంజ లక్ష్మీపతి, హనుమంతరెడ్డి, శ్రీధర్‌రావు, రాగుల తిరుపతి, కొత్తపల్లి శ్రీనివాస్, ఆదిమూలం అశోక్, నర్ర శ్రీనివాస్‌రెడ్డి, మేకల శేఖర్, తిరుపతిరావు, మంద నారాయణగౌడ్, బోయిని భాగయ్య, అబ్బాడి తిరుపతిరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తికి భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*

తమ కుల వృత్తికి భంగం కలిగిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన



గంగపుత్రులు గురువారం తహసీల్దార్ మజీద్, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులైన తమ వృత్తి చేపలు పట్టి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని, గత కొద్ది రోజులుగా వడ్డెర కులానికి చెందిన కొంతమంది దొంగతనంగా చేపలు పట్టడం, చెరువులో కరెంటు షాక్ పెట్టడం, గుడిసెలను తగలబెట్టడం ఇదేమని అడిగిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పందిరి శ్రీనివాస్, నర్సయ్య, రవి, రాములు, లచ్చయ్య, కొండయ్య పాల్గొన్నారు.

## యమధర్మరాజుకు రుద్రాభిషేకం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

యమ ద్వితీయ పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు వారి ఆలయంలో గురువారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు స్వామివారికి మణ్యుసూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**-- సిఎం కేసీఆర్ సత్య ఆరోపణలు ప్రజలు నమ్మరు**

**-- బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ బిజెపి పార్టీపై చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మరని బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ... మునుగోడులో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని మునుగోడు ఓటర్లను తప్పుదారి పట్టించే విధంగా డ్రామాలు ఆడుతున్న సిఎం కేసీఆర్ రానున్న రోజుల్లో ప్రజల చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు. అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని, విజ్ఞులై తెలంగాణ ప్రజలు ఉప ఎన్నికలు ఎక్కడ వచ్చిన నీ టిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టిన సంగతి నువ్వు మర్చిపోతున్నావని అన్నారు. అదే విధంగా మునుగోడు ప్రజలు బిజెపి అభ్యర్థి అయినటువంటి రాజగోపాల్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. ఇంటలిజెంట్ రిపోర్ట్స్‌లో టిఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసిన వెంటనే ఇటువంటి చిల్లర రాజకీయాలకు ఒడిగడుతున్నావని, ఫామ్‌హౌస్ టిఆర్ఎస్ ఎమ్మెల్యేదే నీకు ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలే, పోలీసులు అధికార పార్టీకి చెందిన వారే అక్కడ బిజెపి వారు ఎవరున్నా నీవు వెంటనే పోలీసులతో విచారణ జరిపించాల్సింది నువ్వే నీ అధికార పార్టీలో ఉన్న వ్యక్తులతో తోటి ఫామ్ హౌస్‌లో ప్లాన్ చేసి ప్రగతి భవనం నుంచి అమలు కార్యక్రమం చేస్తున్నావని, ఈ డ్రామాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో నిన్ను నీ పార్టీని ప్రజలు సమాధి చేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోరే రవీందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రామ్, ఎనమనగండ్ల రామస్వామి, ఇల్లందుల శ్రీనివాస్, కొండపర్తి ప్రవీణ్, ఉడుముల మహేందర్, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, చంద సంతోష్, సర్దాన్ రవీందర్, రేవెల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు

**-- తెలంగాణలో బిజెపి పతనం ఖాయం**

**-- టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఉద్యమకారులు అమ్ముడుపోయేవారు కాదు**

**-- జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణలో బిజెపి పతనం ఖాయమని, తెలంగాణ ఎమ్మెల్యేలు ఉద్యమకారులని, అమ్ముడుపోయేవారు కాదని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణశాఖ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బిజెపి నాయకులు ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో భగ్నమైనందుకు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నిజమైన ఉద్యమకారులని వారు కొనియాడారు. బిజెపిపార్టీ ఇతర రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చినట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా అదే విధంగా చేయడానికి ఆశించారు. కానీ వారికి భంగపాటు జరిగిందని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని వారు కొనియాడారు. బిజెపి పార్టీ తెలంగాణలో భూస్థాపితం కావడం ఖాయమని వారు గుర్తు చేశారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతున్నామన్న భయంతో చిల్లర రాజకీయాలు బిజెపి చేస్తుందని వారు గుర్తు చేశారు. బిజెపి పార్టీ మత పార్టీగా ప్రజలలో గుర్తింపు పొందిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి చోటు లేదని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కూడా మూడోసారి విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురవేస్తుందని వారు గుర్తు చేశారు. బిజెపి పార్టీ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని కుటీల నీతి కుతంత్రాలతో ఆలోచిస్తుందని కానీ వారి ఆటలు తెలంగాణ రాష్ట్రంలో సాగవని వారు హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే ఇతర రాష్ట్రాల్లో కూడా బిజెపి పార్టీ భూస్థాపితం అవుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వార్డు కౌన్సిలర్లు రావికంటి రాజు, మేడిపల్లి రవి, ఎంపిటిసి రాజారావు, కో ఆప్షన్ రఫీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మైస మహేందర్, కొమ్ము నరేష్, ముద్రగడ నవీన్, గజ్జల క్రాంతి కుమార్, అనిల్, రమేష్, సురేష్, సాయి తేజ, రోహిత్, కౌశిక్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

**-- ఇండ్లు దగ్ధం... భారీగా ఆస్తి నష్టం**

**-- తప్పిన ప్రాణ నష్టం**

**-- బాధితులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మేదరివాడలో గురువారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఇండ్లు దగ్ధమై భారీగా ఆస్తి నష్టం జరిగింది. సంఘటన స్థలాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, ఆర్ఐలు తిరుపతి, సంతోష్ పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. కొత్తూరు మధునమ్మ, వీణవంక రమ ఇంట్లో ఉన్న సామాగ్రి బీరువా, టివి, సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు తులాల బంగారం, బట్టలు, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. పక్కనే ఉన్న రెండు వెల్డింగ్ షాపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మొత్తం ఆస్తి నష్టం అధికారులు అంచనా వేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. మిషనరీలు అగ్నికి ఆహుతి అయిన బాధితులను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి తక్షణ సహాయంగా క్వింటాల్ బియ్యం అందజేశారు. అధికారులను పిలిపించి వారికి జరిగిన నష్టాన్ని అంచనా వేయించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని, నష్టపరిహారం వీలైనంతా త్వరలో పొందేలా చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఆర్ఐలు తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

శంకరపట్నం, ప్రభాత వార్త:

ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద



కరీంనగర్ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణలో బిజెపి పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను డబ్బుతో కొనేందుకు ప్రయత్నిస్తుందని, మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే తెలంగాణలో బిజెపి పార్టీ ప్రభుత్వం రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై భారీ నిరసన వ్యక్తం చేసి ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం బుధవారం తెలంగాణ టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నడాన్ని నిరసిస్తూ టిఆర్ఎస్ పిలుపు మేరకు మండల టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం వీణవంక మండల కేంద్రంలో దేశ



ప్రధాని మోదీ, అమిత్ షాల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, మోరే సారయ్య, రమేష్, మర్రి వరలక్ష్మి స్వామి, నేతలు ఐలయ్య, కామిడి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి యుప్ టివి అధినేత ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన దాసారపు రాజవీరు (68) బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, తమ ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తమ ప్రతినిధులకు పంపించగా గురువారం వారు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య, ప్రభాకర్, ప్రకాష్, నారాయణ, లోకేష్, వంశీ కృష్ణ, సంతోష్, పాల్గొన్నారు.



## బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయిన అన్న

**-- అన్నను కాపాడబోయి చెరువులో మునిగిన తమ్ముడు**

**-- అన్న మృతి.... తమ్ముని పరిస్థితి విషమం...!!!**

వీణవంక, ప్రభాత వార్త:

బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు జారీ అన్న చెరువులో పడి పోగా అన్నను కాపాడేందుకు చెరువులో దోరకగా మునిగిపోగా అన్న మృతి చెందగా, తమ్ముని పరిస్థితి విషమయమైన సంఘటన గురువారం మండలంలోని చల్లూరు గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన మృతుడు ముత్యాల ప్రదీప్(25) తన తల్లిదండ్రులతో పాటు అన్నదమ్ములైన రాము, లక్ష్మణ్‌లు మండలంలోని చల్లూరు లోని తమ అమ్మమ్మ వెంకటమ్మ ఇంటికి దీపావళి పండుగ నోములకై వచ్చారు. గురువారం మృతుడు ప్రదీప్ తన తమ్ముడు రాము, మేన బామ్మర్ది శ్రావణ్‌తో కలిసి ఉదయం సమీపంలోని చెరువు దగ్గర బహిర్భూమికి వెళ్ళి శుభ్రం చేసుకునే క్రమంలో ప్రదీప్ చెరువులో పడి కొట్టుకపోతుండగా అన్నను కాపాడేందుకు రామ్ దూకగా మునిగిపోగా, వెంట వచ్చినా శ్రావణ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్థులు వారిద్దరిని చెరువు నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరుకునే సరికి ప్రదీప్ మృతి చెందాడని, రామ్ పరిస్థితి విషయంగా ఉన్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసిన టీఆర్ఎస్ నాయకులు





నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, నేరడిగొండలో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి డబ్బులు ఇవ్వదు.. కానీ దళారీ వ్యవస్థతో 400 కోట్లు పట్టుబడింది. తెలంగాణ అభివృద్ధికి సహకరించని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఎమ్మెల్యేలు కొనడానికి కోట్లాను కోట్లు ఖర్చు పెట్టడం వివాదాలకు తావు తీస్తుంది. బీజేపీ అనుసరిస్తున్న కుట్ర పూరిత చర్యలను టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతుంది.ఇందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశానుసారం టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజాని, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, టీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు స్వరూప, కార్మిక మహిళ మండలి అధ్యక్షురాలు బియ్యాల అనసూయ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దాసరి రమేశ్, ఫ్లోర్ లీడర్ సతీష్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**నేరడిగొండ:** మండలంలోని టీఆర్ఎస్ నాయకులు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్బంగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ మాట్లాడుతూ బీజేపీ దగ్గర అక్రమ డబ్బు ఎక్కువ ఉండడం వల్ల డబ్బుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు కానీ తెలంగాణ ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, శివారెడ్డి, రాథోడ్, సురేందర్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**తలమడుగు:** మండలంలోని సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై గురువారం బోథ్ ఎమ్మెల్యే బాపురావు ఆదేశానుసారం బీజేపీ పార్టీ అనుసరిస్తున్న కుట్ర పూరిత చర్యలను నిరసిస్తూ తలమడుగు టీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్బంగా మండల కన్వీనర్ తోట వెంకటేశ్ మాట్లాడారు. తెలంగాణ ఆత్మ గౌరవం ముందు డబ్బులు ఓడిపోయాయని బీజేపీ నిరంకుశ తెలంగాణ ఆత్మ గౌరవం అడ్డుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోరైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంపీటీసీ చంటి, ప్రధాన కార్యదర్శి మహేశ్, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు ఆశన్నయాదవ్, ఉప సర్పంచులు వెంకటరెడ్డి, మల్లేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు జనక్ పటేల్, గడుగు పోచ్చన్న, గజానన్ ఆనంద్, నారాయణ, స్వామి, చినపవు, రవీందర్, ప్రభాకర్, దేవిదాస్, ఆశన్న, శంకర్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తలమడుగులో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

# ఆదిలాబాద్ వార్త



## దండారీ ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీపీ

**జైనథ్, ప్రభాతవార్త**

మండలంలోని బెల్లూరిగూడ గ్రామంలో గురువారం దండారీ ఉత్సవాల సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు దండారీ కానుక చెక్కులను పంపిణీలో భాగంగా జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్‌ఎంపీపీ విజయ్‌కుమార్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, మండల ఎంపీటీసీల అధ్యక్షుడు దేవన్న, మాజీ ఎంపీపీ చంద్రయ్య, గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొని దండారీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు.



## బీజేపీ ఫ్లెక్సీదహనం చేసిన టీఆర్ఎస్ నాయకులు

**జైనథ్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బస్టాండ్ పరిధిలో అంతర్రాష్ట్ర రహదారిపై టీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీ ఫ్లెక్సీని దహనం చేశారు. పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు కోసం బీజేపీ చేసి బేరసారాలను ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్ నేతలు నిరసనల తెలిపారు. అనంతరం అంతర్రాష్ట్ర రహదారిపై బీజేపీ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, జైనథ్ సర్పంచ్ దేవన్న, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు గడ్డం జగదీష్‌రెడ్డి, ఎండోమెంట్ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, దీపాయిగూడ సర్పంచ్ బొల్లి గంగన్న, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## 30న ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో ఈనెల 30న మధ్యాహ్నం 12గంటలకు ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య మందకృష్ణమాదిగ నాయకత్వంలో జరుగుతున్న న్యాయబద్ధమైన సమాన పంపిణీ సామాజిక న్యాయమైన మాదిగల చిరకాల స్వప్నం ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే లక్ష్యంగా, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని క్షేత్ర స్థాయిలో నుంచి పటిష్టంగా బలోపేతం చేయడం ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మాదిగలను ఏకం చేయడం కోసం ఈ సమావేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆరేపల్లి రాజేష్‌మాది మోతే, అబల్‌మాదిగ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న బలరాం జాదవ్

## గ్రంథాలయం విజ్ఞాన బాండాగారం

**- బలరాం జాదవ్**

**సిరికొండ,ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన యువసేన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు. బలరాం మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు గ్రంథాలయం బాగా ఉపయోగపడుతుందన్నారు. ఉదయం సాయంకాలం పెద్దలు కూడా భగవద్గీత, మహాభారతం, రామాయణం వంటి పురాణాలు చదవడం మంచిదని అన్నారు. అంతేకుండా ఇదే గ్రామంలో అగ్నికి ఆహుతైన ఆలకుంట బీమవ్వ ఇల్లును సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పరిస్థితి చూసిన బలరాం నిత్యావసర సరుకులు కొనిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆమోల్ ప్రధాన కార్యదర్శి భూమన్న, కో ఆప్షన్ సభ్యులు మాణిక్‌రావ్, గంగాధర్, రాజేశ్, యువసేన అధ్యక్షులు స్వామి, సభ్యులు రవి, నరేష్, మహేష్ డాక్టర్ ఓం ప్రకాష్, అమృతరావ్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**



ఆదిలాబాద్ పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి అనిల్ దివ్యాంగుడు కావడంతో ఈవిషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అయ్యప్ప హాస్పటల్ సిబ్బందితో మాట్లాడి విద్యార్థికి స్థానిక కౌన్సిలర్ పవన్‌నాయక్‌తో కలిసి వీల్ చైర్‌ని అందజేశారు. అంతకు ముందు న్యూ హౌసింగ్ బోర్డుకు చెందిన మున్నీబాయ్‌కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 60వేల విలువగల సీఎంఆర్ చెక్కుని చైర్మన్ అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పవన్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు అజయ్, కలీం, రాధా తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు ఉప ఎన్నికల్లో..

# టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్‌లను బహిష్కరించాలి

**- వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల**

నిర్మల్,ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ పార్టీలను బహిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండలంలో ప్రజా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలు చూస్తుంటే టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్‌లు వచ్చిల విడిగా డబ్బులు, మద్యం పంచుతున్నారని పేర్కొన్నారు. మునుగోడు నల్లా తప్పితే లిక్కర్ వస్తుందట అని ఎద్దేవ చేశారు. ప్రజా స్వామ్యం తల దించుకునే





పరిస్థితి ఉందన్నారు. ఆత్మ గౌరవం ఎడమ కాలి చెప్పుకింద నలిపి వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఖూనీ చేశారని, ఒక పార్టీ అధికార మదం మరోపార్టీ అహంకారంతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అభివృద్ధి చేశాం అని ఎన్నికలకు వెళ్లే దమ్ము లేదని, తెరాను గెలిపిస్తే 100 కోట్లతో ఐటి హబ్ చేస్తారట, 200 కోట్లు పెట్టి రోడ్లు వేస్తారని అన్నారు. బీజేపిని గెలిపిస్తే 100ల కోట్లు పెట్టి ఆసుపత్రులు కడతారట అని, పార్టీలకు ముందు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ తినలేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేస్తేనే కదా ఎన్నికలు వచ్చిందన్నారు. ఈ మూడు పార్టీలకు ఓట్లు వేయొద్దని మునుగోడు ప్రజలను ఆమె కోరారు.

# కేసీఆర్‌కు లభిస్తున్న ఆదరణ ఓర్వలేకనే కుతంత్రాలు..

**- టీఆర్ఎస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జాకీర్ షరీఫ్**

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసిఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశానుసారం బీజేపి అనైతిక చర్యలను ఖండిస్తూ గురువారం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్‌కు లభిస్తున్న ఆధరణ ఓర్వలేకనే తెరాసను తట్టుకోలేక భాజపా కుట్రలు పన్నుతుందని అన్నారు. బీజేపి పన్ని కుట్రలను తిప్ప కొట్టిన తెలంగాణ ఎమ్మెల్యేలకు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. బీజేపి దేశంలోనే దిగజారుడు రాజకీయాలు చేస్తుందని అన్నారు. బీజేపికి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, తెరాస పార్టీ అధ్యక్షుడు వివి ప్రసాద్, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# వ్యాసరచన పోటీలపై అవగాహన

ముథోల్,ప్రభాతవార్త



మండల కేంద్రమైన ముథోల్‌లోని ఆశ్రమ, ప్రభుత్వ, శిశుమందిర్, కేజీబీవి ఉన్నత పాఠశాల, అక్షర పాఠశాలలో తపాలశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజన్ ఫర్ ఇండియా 2047 అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు వ్యాస రచన ప ఓటీలపై అవగాహన కల్పించారు. 2047 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో భారత అభివృద్ధి ఎలా ఉండాలలో విద్యార్థులు వ్యాస రూపంలో రాయాలని పేర్కొన్నారు. తెలంగాణ సర్కిల్ పరిధిలో విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 10 వేలు తృతీయ బహుమతిగా రూ. 5 వేల నగదును అందించనున్నారు. విద్యాఉ్థలకు వ్యాసరచన ఓోటీలు నిర్వహించి ప్రధాన కార్యాలయానికి పంపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, తపాలశాఖ సిబ్బంది మధుకర్, పంకజ్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



### ఆస్పత్రి వైద్యసేవలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఎమ్మెల్యే జోగురామన్న కృషితో కేఆర్‌కే కాలనీలో ఆస్పత్రిని ఏర్పాటు చేశారని, రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం బస్తీ దవాఖానాను పరిశీలించారు. ఈసందర్భంగా కాలనీ వాసులకు అందుతున్న వైద్యసేవల గురించి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే కాలనీలోని శ్మశానవాటిక వద్ద ఏర్పాటుచేసిన బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన వెంట దమ్మపాల్, కొండ గణేష్ పాల్గొన్నారు.



### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బాసర, ప్రభాతవార్త

బాసరలోని శివాజిచౌక్‌లో మండల తెరాస అధ్యక్షుడు కోర్వా శ్యామ్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మనుగోడు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో తెరాస ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేసి ప్రయత్నించిందని విమర్శించారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటన కేసిఆర్ పిలుపు మేరకు బాసర టీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.

### అయోధ్యకు సైకిల్ యాత్రకు

నేరడిగొండ,ప్రభాతవార్త

గత రెండు నెలల కింద ఆర్మూర్ నుంచి కాశీ వరకు సైకిల్ యాత్ర విజయవంతం చేసిన రాజగౌడ్ మళ్లీ లోక కల్యాణం కోసం ఆర్మూర్ నుంచి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆయోధ్య రామమందిరానికి సైకిల్ యాత్రికునికి నేరడిగొండ కుప్టి గ్రామంలో పార్కులో మొక్క నాటించి వీడీసీ చైర్మన్ నవీన్ చారి, సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాజగౌడ్ మాట్లాడుతూ సహకరించిన మిత్రలకు యాత్ర కోసం సైకిల్ బహూకరించిన డాను మహేశ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రమోద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# అభివృద్ధి పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి

మంచిర్యాల వార్త



నస్పూర్, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా విద్యార్థినీ విద్యార్థులు చదువుకునేందుకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్‌పహాడ్, కృష్ణ కాలనీ ప్రాంతాలలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మన ఊరు మన బడి కాంర్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న అభివృద్ది పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో 248 పాఠశాలలను ఎంపిక చేసి పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యం కోసం అధనపు గదులు, వంటశాల, భోజనశాల, సౌదాలాయాల నిర్మాణంతో పాటు పాఠశాల ప్రహరి గోడ నిరార్మణం ఇతరత్రా అభివృద్ధి పనులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయ బృందం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ దిష్టిబొమ్మ దహనం చేసిన టీఆర్ఎస్ నాయకులు



లక్షెట్టిపేట, ప్రభాతవార్త

టీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్ర చేయడాన్ని నిరసిస్తూ లక్షెట్టిపేట పట్టణ, మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారిపై బీజేపీ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మునుగోడులో బీజేపీ ఓడిపోతుందన్న భయంతోనే టీఆర్ఎస్ పార్టీని తట్టుకోలేక బీజేపీ నీతిమాలిన చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటీ శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య పట్టణ యూత్ అధ్యక్షుడు గడ్డం వికాస్, అంకతి గంగాధర్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, సుధాకర్, సురేష్‌నాయక్, నాయకులు తిరుపతి, భాకం లచ్చన్న, అంకతి కిషన్, రమేష్, అన్వర్, గరిసె రవీందర్, పెట్టాం తిరుపతి, జాగృతి అధ్యక్షుడు బాణాల రమేష్, నడిమెట్ల రాజన్న, కొప్పుల సతీష్, కోమకుల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన దండారి ఉత్సవాలు

ఆదిలాబాద్,ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివాసీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే దండారీ ఉత్సవాలు గురువారం ముగిశాయి. మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో చివరి రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటేల్ నగరపు మహాజన్ ప్రశాంత్, దేవరి భీంరావు, మహాదు, గ్రామస్తులు వెనకంటి ఆనంద్‌రావు, నారాయణ, పోచన్న, ఎడ్ల ఆశన్న పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపోను తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్



ఆసిఫాబాద్, ప్రభాతవార్త

ఆసిఫాబాద్ ఆర్టిసి డిపోను గురువారం ఆర్టిసి రీజనల్ మేనేజర్ సుధా పరిమళ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని గ్యారేజ్ విభాగాన్ని, ఆర్టిసి పెట్రోల్‌బంక్‌ను, బస్టాండ్ ఆవరణలోని దుకాణాలు పరిశీలించి డిపో మేనేజర్ శ్రీధర్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ విశ్వనాథ్, గ్యారేజి సూపర్‌వైజర్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ డెమోగ్రఫిక్ వివరాలను అప్డేట్స్ చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త



ఆధార్ కార్డుని 2016 సంవత్సరం ముందు తీసుకున్న వారు వారి యొక్క డేయోగ్రఫిక్ వివరాలను అప్డేట్స్ చేసుకోవాలని ఈడిఎం గౌతమ్‌రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జూబ్లి మార్కెట్ సమీపంలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 సంవత్సరం కన్న ముందు ఆధార్ పొందిన వారు వారి యొక్క డ్రైవింగన లైసెన్స్, ఓటర్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్‌లో ఏదో ఒకటి ఒరిజినలన తీసుకొని వచ్చి అప్డేట్ చేసుకున్న వారికి పత్రాలను అందజేశారు. వీరి వెంట ఆధార్ నిర్వాహకులు గడ్డల సురేష్, తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## - ఎస్పీ సురేష్ కుమార్

**తిర్యాని, ప్రభాతవార్త**

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కుమ్రంభీం జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పేర్కొన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో వసుధ స్వచ్ఛంధ సేవాసంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులకు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత కుట్టు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే వారి కటుంబం, పిల్లల భవిష్యత్తు ఎంతో బాగుటుందన్నారు. జీవితంతో ఏచిన్న అంశాన్ని చిన్నగా తీసి వేయరాదని ప్రతి చిన్న అంశం నుండి కూడా ఎంతో నేర్చుకోవచ్చున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని సుమారు వంద మంది మహిళలతో మొదటి బ్యాచ్ ప్రారంభం అవుతుందన్నారు. ఇలా ఈ శిక్షణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. మహిళలు, యువతులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం





చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, రెబ్బెన సిఐ అల్లం నరేందర్, తిర్యాని ఎస్సై చుంచు రమేష్, తిర్యాని సర్పంచ్ కోర్వేత సింధూజ, ఉప సర్పంచ్ తోట లచ్చన్న, శిక్షణ తరగతుల ఇన్‌స్ట్రక్టర్ రమదేవి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి..

ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవని కుమ్రంభీం జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తిర్యాని మండలంలోని చెలిమెల గ్రామంలో కొనసాగుతున్న గుస్సాడి (దండారి) ఉత్సవాల్లో ఎస్పీ పాల్గొన్నారు. ముందుగా గిరిజనులు వారి సాంప్రదాయ బద్దంగా ఘనంగా స్వాగతం పలికారు. గిరిజనులు గుస్సాడి నృత్యాలతో పాటలతో ఎంతో సందడి చేశారు. అనంతరం ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గుస్సాడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. చదువుతోనే ఆదివాసీల అభివృద్ధి సుగమమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపిస్తూ వారి బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకుని వస్తే వెంటనే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘీక శక్తులకు సహకరించవద్దన్నారు. ఆదివాసీల విద్య కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, రెబ్బెన సిఐ అల్లం నరేందర్, తిర్యాని ఎస్సై చుంచు రమేష్, చింతపల్లి సర్పంచ్ ఆత్రం రుక్మిణి, చెలిమెల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పటేళ్ళు, గిరిజనులు పాల్గొన్నారు.

## వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుగా ఉంచాలి

**జైనూర్, ప్రభాతవార్త**



లంఫిస్కిల్ వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరుగా ఉంచాలని వెటర్నరి అసిస్టెంట్ వరప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని జామ్ని గ్రామంలో లంఫిస్కిన్ డిజీజ్‌తో బాధపడుతున్న పశువును గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన పశువులను వేరే పశువులతో ఉంచకుండా వేరుగా ఉంచాలని, పశువుల కొట్టెంలో క్రిమి సంహారక స్ప్రేలు చల్లాలని సూచించారు. వ్యాధి సోకిన పశువును చికిత్సను చేశారు.

## చింతలమానేపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నిక

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త**

చింతలమానేపల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చౌదరి హరి, అధ్యక్షుడిగా తాళ్లపల్లి నవీన్‌గౌడ్, ఉపాధ్యాక్షులుగా దుర్గం విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా లాట్కరి శంకర్, సంయుక్త కార్యదర్శిగా చౌదరి లక్ష్మణ్, కోశాధికారిగా చౌదరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోట సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా దుబ్బుల కిరణ్, తొంబ్రె సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎన్నికైన కమిటి సభ్యులు

## అక్రమ కలప తరలిస్తున్న వాహనం పట్టివేత

**కెరమెరి, ప్రభాతవార్త**



అక్రమ కలపను తరలిస్తున్న వాహనంను అటవీశాఖ అధికారులు బుధవారం పట్టు కున్నారు. కెరమెరి ఎఫ్ఆర్ఓ మజరుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... తమకు అందిన పక్కా సమాచారం మేరకు సిబ్బందితోకలిసి కెరమెరి ఘాట్ ప్రాంతంలో నిఘా ఉన్నామన్నారు. అటవీశాఖ వాహనం చూసిన నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుండగా వెంటనే వారిని వెంబడించి పట్టుకున్నామన్నారు. ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్ వైపు వస్తున్న ఆ వాహనంలో 11 కలప చెక్కలు ఉన్నాయని వాటి విలువ సుమారు రూ. 53 వేలు ఉంటున్నారు. పట్టుకున్న వాహనం, కలపతో పాటు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎఫ్ఎస్ఓ సాయిచరణ్, అటవీ సిబ్బంది ఉన్నారు.

## నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించిన ఎస్పియం డైరెక్టర్

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**



కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న కోనేరు నిత్యాన్నదాన సత్రాన్ని ఎస్పియం డైరెక్టర్ కుమారస్వామి దంపతులు గురువారం ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి సందర్శించారు. కోనేరు ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధిగా, విద్య, వైద్యం, పలు సేవా కార్యక్రమాలపై డైరెక్టర్ దంపతులకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వివరించారు. మీ సేవలు గొప్పవి అని ఎమ్మెల్యే దంపతులను అభినందిస్తు, అన్నదానం, పెళ్లిళ్లు, విద్య, వైద్యం లాంటి సేవలు చేసిన సంత్రంలో టీవీలో, వీడియోల సేవా కార్యక్రమాలు చేసిన తర్వాత తాను కూడా ఇటివలే పదవీ విరమణ పొందాను కాబట్టి తమ ప్రాంతంలో పేదలకు సేవ చేసేందుకు ఎన్నో విషయాలు ప్రత్యేకంగా చూసి తెలుసుకున్నానని డైరెక్టర్ అన్నారు. అనంతరం అన్నదాన సత్రంలో వచ్చిన వారికి అన్నం వడ్డించారు.





### బీసి గురుకులాల

# బోధనా సమయం మార్చాలి

## - టీఎస్‌యూటిఎఫ్ డిమాండ్

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

ఇతర సంక్షేమ గురుకుల పాఠశాల మాదిరిగా మహాత్మాజ్యోతిబాపులే, తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల బోధన సమయాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండేలా మార్చాలని డిమండ్ చేస్తూ ఈనెల 29న బీసి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటిఎఫ్) రాష్ట్ర కమిటి పిలుపునిచ్చింది. రెండో దశలో నవంబర్ 13న హైదరాబాద్ ధర్నా చౌక్‌లో రాష్ట్ర స్థాయిలో మహాధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్ యూటిఎఫ్ ప్రకటించింది. నూతనంగా నెలకొల్పిన గురుకుల విద్యా సంస్థలు అన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు సరిపడిన మౌళిక వసతులు లేకపోవడంతో 90శాతం పాఠశాలల్లో ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి, పాఠశాలకు సిద్ధం కావడానికి ఇబ్బంది పడుతున్నారు. విద్యా సంస్థలు ఊరికి దూరంగా మూతపడిన ఇంజనీరింగ్ కళాశాలల్లో నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులకు వసతి లేదని, ఇంకా సరైన రవాణా సౌకర్యం అందుబాటులో లేక ఉదయం 6.45 గంటలకే పాఠశాలకు రావడానికి కష్టం అవుతుందని, విద్యాహక్కు చట్టం ప్రకారం గురుకులాలతో సహాయ అన్ని విద్యా సంస్థల్లో బోధన సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.3ను 2015లోనే విడుదల చేసింది. ఆ మేరకు గత నాలుగు సంవత్సరాల నుండి టీఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఆయా సొసైటిల కార్యదర్శులకు ప్రభుత్వానికి చెందిన ప్రతినిధ్యాల మేరకు సాంఘీక గిరిజన మైనార్టి సంక్షేమ గురుకులాల కాలపట్టికను ఆగస్టు నెలలో మార్చారని బీసి గురుకులాల కాల పట్టికను మారుస్తామని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి హామీ ఇచ్చినప్పటికి సొసైటి అధికారులు ఉత్తర్వులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. గురుకుల ఉపాధ్యాయులు అందరికి ఒకే విధమైన వేతనాలు అమలు చేస్తున్నందున పని వేళలో కూడా ఒకే విధంగా నిర్ణయించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని అన్నారు. ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్ఇఐఎస్ అధికారులు తక్షణమే పాఠశాల పనివేళలు సవరిస్తు ఉత్తర్వులు ఇచ్చి ఉపాద్యాయుల ఆందోళన నివారించాలని టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి, మండల బాధ్యతలు మహిపాల్, శివానంద్, నరేందర్, గోపి, లలిత, తదితరులు డిమాండ్ చేశారు.

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయం హుండీని గురువారం లెక్కించారు. 2022 మార్చి 4 నుండి 2022 అక్టోబర్ 27వ తేదీ వరకు ఆలయంలో హుండీ ద్వారా వచ్చిన నగదును దేవాదాయశాఖ ఆదిలాబాద్ పరిశీలకుడు ఎం. రాజమొగిలి పర్యవేక్షణలో లెక్కించినట్లు ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు తెలిపారు. హుండీ ద్వారా రూ. 95,776 వచ్చిందని వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, ఆలయ కమిటి సభ్యులు శివ ప్రసాద్, మమత, వెంకటరమణ, అమిత్, రవి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ చారి, ఎం. రాజేశ్వర్, ఆలయ అర్చకులు సంతోష్‌వర్మ, నరహరి శర్మ, ఈస్‌గాం పోలీసులు, అరుణోదయ పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.



# బిజెపిని తెలంగాణ ప్రజలు నమ్మరు

- టిఆర్ఎమ్మెల్యేలు కెసిఆర్ వెంటే ఉంటారు - కరీంనగర్ మేయర్ సునిల్‌రావు



**కరీంగనర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని కరీంనగర్ మేయర్ యాదగిరి సునిల్‌రావు అన్నారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి పార్టీ ప్రలోభాలకు గురి చేసి కొనుగోలు చేసే ప్రయత్నం చేసినందుకు నిరసనగా నగర మేయర్ అధ్వర్యంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు అందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా మేయర్ సునిల్‌రావు మాట్లాడుతూ... బిజెపి పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. బిజెపిని నమ్మి తెలంగాణ ప్రజలు ఓటు వేయరని అన్నారు. బిజెపి అవినీతి పార్టీ అని, పెట్టుబడుదారులకు దోచి పెట్టే పార్టీని ఆయన ఆరోపించారు. బిజెపి నాయకులు చేస్తున్న నీతి మాలిన చర్యను టిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎక్కడా దేశమంతా వ్యాప్తి చెందుతాయో అన్న భయంతో మోడి ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్టంలో చిచ్చు పెట్టి ప్రభుత్వాన్ని కూల్చేయాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బిజెపి పార్టీ ప్రలోభాలకు గురి చేసి, కోట్ల రూపాయల ఆశచూపే ప్రయత్నం చేయడం, నీతి మాలిన రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. బిజెపి పార్టీ చేస్తున్న నీచమైన పన్నాగం తెలంగాణ ప్రజల ముందు బహిర్గతమైందని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆయన తెలిపారు. కెసిఆర్‌ను ఎదుర్కోలేక చేతగాని బిజెపి పార్టీ ఇలాంటి కుట్రలకు పూనుకుంటుందని ఆయన ఆరోపించారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ఉద్యమ నాయకుడు కెసిఆర్‌ను విడిచిపోరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మదు, టిఆర్ఎస్ కార్పోరేటర్లు బండారి వేణు, దిండిగల్ మహేష్, గంట కళ్యాణి, గందె మాధవి, వాల రమణరావు, ఎదుల్ల రాజశేఖర్, నేతికుంట యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు మైకేల్ శ్రీనివాస్, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీల తాతపై పోలీసుల నిఘా

- బావుసాయిపేట ఘటనతో అప్రమత్తమైన పోలీసులు
- మాజీల కదలికల పై దృష్టి
- మాజీల వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం





**కోనరావుపేట,ప్రభాతవార్త:** మాజీ జనశక్తి నక్సలైటు వద్ద నాటు తుపాకితో పాటు రెండు బులెట్లు లభించడంతో పోలీసులు అప్రమత్తమైయ్యారు. మండలంలో ఉన్న మాజీల పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన నేవూరి హన్మంతు వద్ద బుధవారం రాత్రి నాటు తుపాకి, రెండు బుల్లెట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కానీ ఈ సంఘటనను పోలీసులు సవాలు తీసుకోని, ఇలాంటి నాటు తుపాకులు ఇంకా పార్టీలో పనిచేసిన మాజీ నక్సలైట్ల వద్ద ఉన్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. బావుసాయిపేటలో జరిగిన ఘటనతో పోలీసులు అప్రమత్తమై, రెండు దశాబ్ధాల క్రితం జనశక్తి పార్టీకి పట్టున్న ఈ ప్రారంతంలో పార్టీలో ఎవరేవరు పని చేసి, లొంగిపోయారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. ఎంత మంది ఇతర ప్రాంతాలకు వెళ్లారనీ, స్థానికంగా ఎంతమంది ఉన్నారని, వారి పనితీరును బట్టి, వారిని విచారించడంతో పాటు వారి వద్ద ఏమైనా తుపాకులు ఉన్నాయా, ఉంటే స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించేలా చర్యలకు పూనుకున్నట్లు సమాచారం. ఇప్పటికే మాజీ నక్సలైట్ల మండలంలో వివరాలను సేకరించడంతో పాటు కదలికల పై ప్రత్యేక దృష్టిని పోలీసులు సారించినట్లు తెలిసింది. కానీ బావుసాయిపేట గ్రామానికి చెందిన హన్మంతు ఇంట్లో తుపాకి, తుటాలతో పాటు కత్తులు లభించడం పై స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో ధర్మారం గ్రామంలోన సైతం నాటు తుపాకులను సీసీఎస్ పోలీసులు పట్టుకున్న తరువాత బావుసాయిపేటలో ఈ తుపాకి లభించడం పై పోలీసులను మరింతా అప్రమత్తం చేసింది. ఏది ఏమైనా జనశక్తి పార్టీ కదలికలు ఉన్న సమయంలో పార్టీ సభ్యుడైనా హన్మంతు వద్ద తుపాకి లభించడం పై మరింతా లోతుగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ఎస్పీ రాహుల్ హెగ్డే



**తంగళపల్లి, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని తాడూర్ ఏఆర్ హెడ్ క్వాటర్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం పోలీసు ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ధన, మాన ప్రాణాలను



కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజ రక్షణ వీరులు నిరంతర ధీరులు ప్రాణాలను కూడా లెక్కచేయని విధి నిర్వహణ రక్షకులు, ప్రకృతి విలయతాండవం చేస్తే అభయాన్నిచ్చి కాపాడే ఆప్తులు నిద్రించే సమాజానికి నిద్రపోని కాపలాగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ ఫ్లాగ్ డేలో భాగంగా రక్తదానం చేసిన అధికారులు, సిబ్బందిని, యువకులను ఎస్పీ అభినందించి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీసు సిబ ్బంది యువకులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌ను అభినందించిన కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. ఇటీవల వెలువడిని పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్ష ఫలితాల్లో సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ నుంచి ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 21 మంది ఎస్ఐ, 29 మంది కానిస్టేబుల్ అభ్యర్థులు ప్రాథమిక పరీక్షల్లో క్వాలిఫై అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రాథమిక పరీక్షలలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఈవెంట్స్, మెయిన్ ఉచిత శిక్షణ కార్యక్రమాల ప్రణాళికను స్టడీ సర్కిల్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాథమిక పరీక్షలలో మంచి ఫలితాలు సాదించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో అభ్యర్థులు ఈవెంట్స్, మెయిన్ పరీక్షలలో సక్సెస్ అయి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు చేజిక్కించుకునేలా బిసి స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ అందించాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్‌గా డా.ఆకుల సంజయ్‌రెడ్డి నియామకం

- అభినందించిన జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్‌గా నియామకమైన జగిత్యాలకు చెందిన డా.ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవిని గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీలో గౌరవ సభ్యుడైన డా.సంజయ్ రెడ్డి ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్‌గా నియామకం అవడం పట్ల ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవి అభినందించారు. ఫార్మసీ కౌన్సిల్ గురించి ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఉన్నారు.

నోట్: ఫోటో నెంబర్ 01, విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

## జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి

మొదటి పేజీ తరువాయి...



ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జవహర్‌లాల్ నెహ్రు నేషనల్ సైన్స్, మ్యాథమెటిల్ ఎన్విరాన్‌మెంటల్ ఎగ్జిబిషన్ కు ఎంపిక కావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పలు కొత్త విషయాలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిని రూపొందించటానికి కావల్సిన పలు వనరులను సమకూర్చుకోవాలని తద్వారా వారిలో నైపుణ్యం ప్రదర్శించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఇటీవల కాలంలో ఆన్‌లైన్‌లో నిర్వహించినటువంటి రాష్టస్థాయి జవహర్‌లాల్ నెహ్రు నేషనల్ సైన్స్ అండ్ మ్యాథమెటికల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిషన్‌లో పాఠశాలకు చెందిన వి సంజీతరెడ్డి, 10వ తరగతి వినూత్న ఆలోచనతో వికాలాంగుల చేయూతకై తయారుచేయబడిన చేతి సైగలచే పనిచేసే వీల్‌చైర్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని అన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.